
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 22 , సెప్టెంబర్ 2024 16 పేజీలు



# ఇంటింటి సర్వే పూర్తి చేయాలి


సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

16లో...



# అధికారులు నిద్రపోతున్నారా....? నిద్రను నటిస్తున్నారా...?





- రాయల్టీని రాబంధుల్లా తన్నుకుపోతున్న మైనింగ్ మాఫియా
- కోట్లలో ప్రభుత్వఆదాయానికి గండి
- జిల్లాలో మాయమవుతున్న కొండలు, గుట్టలు
- బాంబుల మోతతో దద్దరిల్లుతున్న క్వారీలు
- కాలుష్యం కోరల్లో గ్రామాలు
- బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్న ప్రజలు
- న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తున్నా తీరు మారని అక్రమార్కులు
- మొద్దు నిద్రలో జోగుతున్న అధికారయంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమ మైనింగ్ దందా జోరుగా సాగుతుంది. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు అధికారుల కన్నుసన్నల్లోనే ఈ దందా సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

2 లో..



# ఆరెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

## పురుగుల అన్నం.. వాసన కూర.. నీళ్ళ చారు..

తినలేక చెత్తబుట్టలో వేసిన విద్యార్థులు



విద్యార్థులకు బిస్కెట్లు అందజేసిన గ్రామస్తులు..

2 లో..

# గ్రామాల అభివృద్ధే ఉపాధి హామీ పథకం లక్ష్యం



2లో...

గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అడినల్ సెక్రటరీ టికె.అనిల్‌కుమార్

చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం లక్ష్యమని రూరల్ డెవలప్‌మెంట్ అడినల్ సెక్రటరీ అనిల్‌కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని డి.నాగారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పరిశీలించారు.

# జలం..! గరళం..!

## పుట్టగొడుగుల్లా వెలిసిన వాటర్ ప్లాంట్లు



- విచ్చలవిడిగా రసాయనాల వాడకం
- రూ.కోట్ల వ్యాపారం
- జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా కేంద్రాలు
- రోగాల భారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ప్రభాతవార్త - నల్లగొండ :

జలమే జగతికి మూలం..అలాంటి జలం గరళమవుతుంది. జిల్లా వ్యాప్తంగా తాగునీటి వ్యాపారం జోరుగా సాగుతుంది. మూడు ప్లాంట్లు..ఆరు క్యాన్‌లు అనే తరహాలో దినదినాభివృద్ధి చెందుతుంది. పుట్టగొడుగుల్లా వాటర్ పాంట్లను ఏర్పాటు చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వాహకులు లక్షలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. నీటి శుద్ధిలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడు తున్నారు. క్యాన్ నీటికి అలవాటు పడిన ప్రజలు రోగాలను కొని తెచ్చుకు ంటున్నారు. పేరుకే మినరల్ వాటర్ కాని తాగి చూస్తూ అంతా జనరల్ అని తెలుస్తుంది. జిల్లాలో వేయ్యి పైగా వాటర్ ప్లాంట్లు ఉన్నాయి.

2 లో..

## అధికారులు నిద్రపోతున్నారా .. నిద్రను నటిస్తున్నారా ..?

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో అక్రమ మైనింగ్ దందా జోరుగా సాగుతుంది. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు అధికారుల కన్నుసన్నల్లోనే ఈ దందా సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాత్రికి రాత్రే అక్రమ రవాణా సాగుతుండడంతో జిల్లాలోని బొమ్మలరామారం, బీబీ నగర్, చౌటుప్పల్, తుర్కపల్లి, ఆలేరు, పోచంపల్లి తదితర మండలాల పరిధిలోని గ్రామాల శివారుల్లో కొండలు ... గుట్టలు మాయమవుతున్నాయి. ఇదిలా ఉండగా రాయాల్టీని సీనరేజీ కింద 30 శాతం జిల్లా ఖనిజ సంస్థ ధర్మా నిధికి జమ చేయాల్సి ఉంది. కాగా యాదాద్రి జిల్లాలో యధేశ్చగా అక్రమ మైనింగ్ దందా జోరుగా సాగుతోంది. లీజు తీసుకున్నది ఒక చోట అయితే ఆ చుట్టుపక్కలా తవ్వకాలు సాగిస్తుండడం, తవ్వి తీసిన ఖనిజానికి రాయల్టీ, సీనరేజ్ చెల్లించకుండా అమ్మేసుకుని సొమ్ము చేసుకుంటుండడం వంటి కార్యకాలాపాలు యేండ్లు తరబడిగా జిల్లాలో సాగుతుంది. వాస్తవానికి లీజుదారులు తవ్వితీసిన ఖనిజానికి మేజర్ మినరల్ అయితే రాయల్టీ రూపంలో మినరల్ అయితే సీనరేజ్ పేరిట ప్రభుత్వానికి కొంత మొత్తం చెల్లించి వేబిల్లు తీసుకోవాలి. కాగా మొక్కుబడి రాయల్టీ, సీనరేజీ బిల్లులను చెల్లిస్తూ దొడ్డిదారిన కోట్లాది రూపాయల విలువ చేసే మైనింగ్ సంపద అక్రమంగా మైనింగ్ మాఫియా చేతిలో దోపిడికి గురవుతుంది. ప్రధానంగా యాదాద్రి జిల్లాలోని బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లోని కొంతమంది క్రషర్ వ్యాపారస్తులు అధికారులను తమ గుప్పిటల్లో పెట్టుకుని నిబంధనలను తుంగలో తొక్కడమే కాకుండా కనీస ప్రమాణాలు పాటించడం లేదని స్పష్టమవుతుంది. ఈ మండలాల్లో కొనసాగుతున్న క్రషర్ల ఫలితంగా కొన్ని గ్రామాల్లో ఇండ్లు బీటలు పారుతున్నాయంటూ ఏకంగా రోడ్డెక్కి తమ గోడు వెళ్లబోసుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఎవరి మామూళ్లు వారికి ఇస్తున్నాం .. తమను ఎవరూ ఏమి చేయలేరన్న ధీమాతో కొంతమంది కరెక్షన్ నిర్వహకులు పూర్తిగా నిబంధనలను విస్మరిస్తున్నారని ప్రజలు వాపోతూన్నరు. మిల్లులను ఏర్పాటు చేసే కొందరు క్రషర్ నిర్వహకులు క్రష్టర్ ఏర్పాటు చేసే భూములతో పాటు చుట్టపక్కల గుట్టల్లో తవ్వకాలు చేస్తున్నారని సమీప గ్రామాలు ప్రజలు ఆందోళనలు చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. గుట్టల నుంచి కంకర, మట్టి తరలింపు కోసం లోతైన తవ్వకాలు చేస్తున్నారు. భూగర్భ గనుల శాఖ నుంచి అనుమతులు తీసుకున్న తరువాత రెవెన్యూ సిబ్బంది ఆ భూమిని మార్కింగ్ చేయాల్సి ఉన్నా .. అది జరగకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు సాగిస్తున్నారు. కొద్ది రోజుల్లోనే గుట్టలకు గుట్టలే కొల్లగొడుతున్నారు. అనుబంధంగా చాలా చోట్ల కంకర మిల్లులను రెన్యూవల్ చేయకుండానే నడుపుతున్నట్లు తెలుస్తోంది. ట్రాక్టర్ డ్రిల్లింగ్‌తో రాళ్ళు తీయాల్సి ఉండగా బోర్లు తవ్వే లారీలతో డ్రిల్లింగ్ చేస్తున్నారు. వీటి వల్ల చుట్టుపక్కల గ్రామాల ఇళ్ళు బీటలు వారుతున్నాయని, వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయని బాధితులు ఆందోళణ చెందుతున్నారు. మిల్లులు, క్వారీల నుంచి వచ్చే దుమ్ము, ధూళితో పర్యావరణం దెబ్బతింటుంది. ఎక్కడా పర్యావరణ, గ్రీన్‌కోర్ అనుమతులు తీసుకున్న దాఖలాలే లేవు. తవ్వకాల్లో వేల సంఖ్యలో వృక్ష సంపద కనుమరుగవుతోంది. బాంబులు, యంత్రాల మోతకు గుట్టల ప్రాంతంలో ఉన్న అడవి జంతువులు సైతం వణికిపోతున్నాయి. ఇలా అడుగడుగునా ఉల్లంఘటనలు పాల్పడుతూ కాసులు దండుకుంటున్నా ... సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. అనుమతులు లేకుండానే జోరుగా క్రష్టర్ మిల్లింగ్ చేస్తున్నారు. గనుల శాఖ నుంచి నామమాత్రపు అనుమతి తీసుకుని విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న మైనింగ్ మాఫియాపై కూడా చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్ అధికారులు, విజిలెన్స్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. క్రష్టర్ నిర్వహణలో కనీస నిబందనలను పాటించడం లేదు. అనుమతి జానెడు .. అక్రమం మూరెడు .. అన్న చందనంగా క్రష్టర్ యజమానులు కొంతమంది మొక్కుబడిగా రాయల్టీని చెల్లిస్తూ ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు. కాగా క్రషర్ నిర్వహణకు రాళ్ల తరలింపు ఎక్కడ నుంచి తీసుకువస్తారో సూచించకుండానే పక్కనే ఉన్న క్వారీ నుంచి డంపింగ్ రాళ్ళను ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మైనింగ్ శాఖాధికారులు కనీస నిబంధనలను పాటించని ఈ క్రషర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తెలియాల్సి ఉంది.

**-నిబంధనలన్ని గాలికే ...**

క్రషర్ నిర్వహణ మైనింగ్ శాఖ తమకు కేటాయించిన స్థలంలో క్రషర్, క్వారీ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో మొక్కలు నాటి కాలుష్యాన్ని నియంత్రించాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని కొలిచే యంత్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దుమ్ము, ధూళి రాకుండా ఎప్పుడు నీటిని వెదజల్లేలా, దుమ్ము గాలిలోకి లేవకుండా క్రషర్ ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. ఖనిజాలు, సహజ వనరులను నిబంధనల ప్రకారం లీజుకు అనుమతులు లేకుండా నిర్వహించడమే కాకుండా ప్రకృతి అందించిన వనరులను కొల్లకొడుతూ రూ.కోట్ల రూపాయల సంపదను దోచుకుంటున్నారు. గ్రానైట్ క్వారీలో నుంచి వచ్చిన డంపింగ్ రాళ్ళను ఎక్కడి నుంచి ఇక్కడికి ఎటువంటి అనుమతి, రాయల్టీ చెల్లించకుండా అక్రమంగా కొంతమంది తీసుకొచ్చి క్రషర్‌లను నిర్వహిస్తున్న ఆరోపణలు ఉన్నాయి. రాక్ లేకుండా కొన్ని క్రష్టర్‌లకు అనుమతి ఎలా ఇచ్చారో మైనింగ్ శాఖకే తెలియాల్సి ఉంది. నిబంధనల ప్రకారం ఏర్పాటు లేని క్రషర్‌లను వెంటనే సీజ్ చేఇస ప్రభుత్వ సంపదను, శాఖకు రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయాన్ని కాపాడడంతో పాటు పర్యావరణం దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు.

# జలం...! గరళం..!!

ప్రభాతవార్త - నల్లగొండ :

**మోదటి పేజి తరువాయి:** వాటిలో ప్రమాణాలు పాటిస్తున్నవి కొన్ని మాత్రమే. ఇంత జరుగుతున్నా అటు అధికారులు గాని, ఇటు పాలకులు గాని పట్టించుకోకపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాలంటే పది రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అనారోగ్యాలకు ప్రధాన కారణం తాగునీరేనని వైద్యులు చెబుతుంటారు. నీటిని కాడి, వడబోసి తాగమని సలహా ఇస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా మినరల్ వాటర్ పేరుతో సాధారణ జలాన్ని క్యాన్‌ల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చేరడం వల్ల వాటిని తాగిన వారు అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. మినరల్ వాటర్ పేరుతో జరుగుతున్న విక్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల భారిన పడుతున్నారు జిల్లాలో వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా విచ ్చలవిడిగా వెలుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**నెలకు రూ.5కోట్ల నీటి అమ్మకం...**

జిల్లాలో వాటర్ ప్లాంట్ల ద్వారా జోరుగా నీటి వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో 75శాతం మంది వాటర్ ప్లాంట్లకు సంబంధించిన నీటినే తాగుతున్నారు. దీంతో వాటర్ ప్లాంట్లకు మరింత డిమాండ్ పెరిగింది. 20లీటర్ల క్యాన్ ధర ఇంటికి వస్తే రూ.10 నుంచి రూ.15 వరకు తీసుకుంటున్నారు సగటున వాటర్ ప్లాంట్ల ద్వారా రోజుకు లక్ష పైచిలుకు నీటి క్యాన్‌లు సరఫరా అవుతున్నాయి. ఈ లెక్కన ఒక్క రోజులోనే రూ.15లక్షల వరకు నీటి వ్యాపారం సాగుతుంది. వేసవిలో ఒకొ ్కక్క ప్లాంటు నిర్వాహకులు ప్రతి రోజు రూ.200 నుంచి రూ.250క్యాన్ల వరకు అమ్ముతున్నారు. జిల్లాలో సుమారు వెయ్యి వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. నీటి ద్వారా నెలకు దాదాపు సుమారు రూ.5కోట్లకు పైగా నీటి వ్యాపారం సాగుతుంది. ఎండకాలంలో చల్లని తాగునీటి పేరిట 15లీటర్ల కూల్ క్యాన్‌కు రూ.50వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు.

**నిబంధనలకు నీళ్లు...**

ఆధునిక యంత్రాల సహాయంతో బోరు నీటిని మూడు దశల్లో మినరల్ వాటర్‌గా తయారు చేయాల్సి ఉంటుంది. ముందుగా నీటిని క్లోరినేషన్ చేయాలి. క్లోరినేషన్ చేసిన నీటిని ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడబోసి,కార ్బన్, మైక్రాన్ ఫిల్లర్ల ద్వారా శుభ్రం చేయాల్సి ఉంటుంది. తరువాత మరో కాంపార్ట్‌మెంట్‌లోకి నీటిని పంపి అల్ట్రా వైలేట్, ఓజోనైజేషన్ ప్రక్రియ ద్వారా ఎటువంటి బ్యాక్టీరియా లేకుండా మార్చాల్సి ఉంటుంది. చివరి దశలో ఆక్సిజన్ పంపడం ద్వారా ఆక్సీకరణ జరిపే రంగు, రుచి, వాసన లేకుండా శుద్ధి చేయాలి. ఈ నీటిని వారం రోజులలోపు వినియోగించాలి. కానీ అందుకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు క్యాన్‌లలో బోరు నీటిని పట్టే వినియోగదారులకు అనుమానం రాకుండా రుచి కోసం మితిమీరిన రసాయనాలకు కలుపుతూ నిబంధనలకు నీళ్ల వదులుతున్నారు. మిషన్ భగీరథ నీటిలో 150మినరల్స్ ఉంటే వాటర్ ప్లాంట్ నీటిలో 60మినరల్స్ మా త్రమే ఉంటాయి.

అనుమతులు తప్పనిసరి: స్వాతిరెడ్డి, ఆహార కల్తీ నియంత్రణ జిల్లా అధికారి

ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్‌కు ఎస్ఐ అనుమతి పొందిన వాటిపై మా శాఖ తరపున చర్యలు తీసుకుంటాం. నాన్‌బీఎస్ఐల వాటిపై మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల పరిధిలో మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలి. వాటర్ ప్లాంట్ల నిర్వహణకు సంబంధించిన సమస్యలను మున్సిపల్ పరిధిలో ఆర్డీవోకు నివేదిస్తే ప్రభుత్వ నిబంధనలను పాటించని వాటర్ ప్లాంట్లను సీజ్ చేసే అధికారం ఆర్డీవోకు, గ్రామపంచాయతీ పరిధిలో నిబంధనలను పాటించని వాటర్ ప్లాంట్లను సీజ్ చేజే అధికారం ఆయా మండలాల తహసీల్దార్లకు ఉంది. వాల్టా చట్టం 133 ప్రకారం లోకల్ అధికారులు నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి.

## గ్రామాల అభివృద్దే ఉపాధి హామీ పథకం లక్ష్యం

చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

**మోదటి పేజి తరువాయి:** క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా శనివారం ఆయన రూరల్ డెవలప్‌మెంట్ కమినర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ హన్మంతు కె.జెండగే, స్పెల్ రూరల్ డెవలప్‌మెంట్ కమీనర్ సఫియుల్లా, స్వచ్ఛ భారత్ మిన్ డైరెక్టర్ సురేబాబులతో కలిసి ఆయన పర్యటించి పనులను పరిశీలించారు. ఏక్ పెడ్ మా కె నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పండ్ల తోటను సందర్శించారు. కూలీలతో ముచ్చటించారు. పనులు చేపట్టిన ప్రాంతాల్లో కూలీలకు కల్పిస్తున్న వసతులు, అందిస్తున్న సేవలను వారి నుంచి తెలుసుకున్నారు. ఉపాది కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చూస్తూ వారి పురోగతి కోసం అధికారులు పాటుపడాలన్నారు. అనంతరం ఉపాధి హామీ కంప్యూటర్ సెంటర్‌ను సందర్శించి చేపట్టిన పనుల వివరాలను రికార్డులను పరిశీలించారు. అనంతరం పోచపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామంలో మహిళా సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. జలాల్‌పూర్‌లోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను సందర్శించారు. అక్కడ వివిధ కోర్సుల్లో ఇస్తున్న శిక్షణ తదితర అంశాలను సంస్థ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జెడ్పీ సిసిఓ శోభారాణి, డిఆర్‌డిఎ పిడి నాగిరెడ్డి, అడినల్ డైరెక్టర్ సురే, డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్, ఇంచార్జీ ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎంపిఓ అంజిరెడ్డి, ఎపిఓ ఈవ్వరయ్య, సెర్ప్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులున్నారు.

## ఆరెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో.. మధ్యాహ్న భోజనంలో పురుగుల అన్నం, మురుగు వాసన వస్తున్న కూరలు, నీళ్ల చారు...

చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనంలో పురుగుల రావడం కలవరానికి గురి చేసంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టిక ఆహారం అందించాలన్న లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకంను అమలు చేస్తుంది. అందుకు విరుద్దంగా ఆరెగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పుర గులతో కూడిన అన్నం, కుల్లిన కూరగాయలు, నీళ్ల చారుతో చిన్నారులు వర్షంలో సైతం పెట్టిన అన్నంను చెత్తబుట్టలో వేశారు. పలువురు విద్యార్థినీ, విద్యార్ధులు తమ ఇండ్లకు వెళ్లి అన్నం తినివచ్చిన సంఘటన చోటు చేసుకుంది. ఈ వియాన్ని తెలుసుకున్న పలురువు గ్రామస్తులు పాఠశాలకు చేరుకుని భోజనం చేయని వారికి బిస్కెట్లను అందించారు. కాగా పాఠశాలలో 75 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ చాలా రోజుల నుంచి తమకు ఇలా పురుగుల అన్నం, కుళ్లిన కూరగాయలు చేసి పెడుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు పలుమార్లు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారన్నారు. ఈ వియంపై ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌ను వివరణ కోరగా తాము నిత్యం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్నామని, తమకు వచ్చే బియ్యంలో సైతం పురుగులు వస్తున్నాయని, జాగ్రత్తగా వంట చేయాలని చెప్పామన్నారు. శనివారం వంట చేసిన సమయంలో ఫిల్టర్ వాటర్‌కు బదులు సాదారణ వాటర్ వాడినట్లు వంట చేసిన వారు తెలి పారని, ఇలాంటిని పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## అక్రమాలకు పాల్పడిన ధరణి ఆపరేటర్ జగదీష్ తొలగింపు

- ప్రభుత్వ భూమిని అక్రమంగా కుటుంబ సభ్యుల పేర్లపై బదిలీ చేసిన వైనం
- విచారణలో నిగ్గు తేలడంతో విధుల నుంచి తొలగించిన కలెక్టర్

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ తహసిల్దార్ కార్యాలయం హుజూర్‌నగర్‌లో ఔట్ సోర్సింగ్ పద్దతిలో ధరణి ఆపరేటర్‌గా పని చేస్తున్న వత్సవాయి జగదీష్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తూజిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే హుజూర్‌నగర్ మండల పరిధిలోని హుజూర్‌నగర్ -బూరుగడ్డల రెవిన్యూ పరిధి.లోని సర్వే నెం.439, 604, 602, 608, 1041లలో ప్రభుత్వ భూమి మొత్తం 36 ఎకరాల 23 కుంటల భూమిని 2019- 20లో అ క్రమంగా తన రక్త సంబంధీకులైన బంధువుల పేరు మీద భూమిని రిజిస్ట్రేషన్ మార్పిడి చేసిన విషయంలో ఆరోఫణలు రాగా జిల్లా కలెక్టర్ ఈ విషయంలో విచారణ కోసం ఆర్డీవో శ్రీ నివాసులను నియమించగా విచారణలో జగదీష్ చేసిన మోసపు పేరు మార్పిడి వెలుగులోకి వచ్చింది. ఈ విషయంలో ఆర్డీవో నివేదిక ఆధారంగా ధరణి ఆపరేటర్ జగదీష్‌ను ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగిస్తూ కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఈ విషయంలో అప్పటి రెవిన్యూ అధికారులుగా పని చేసిన వారిపై కూడా ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. ఈ విషయంలో మరింత విచారణ చేసి అప్పటి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లపై విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. వారిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే మరికొంత మందిని ఈ విషయంలో సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు రెవిన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

## వృద్ధాప్యంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వృద్ధాప్యంలో ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆయుష్ ఆయుర్వేదిక్ వృద్ధాప్య వైద్య శిబిరాన్ని బంగారిగడ్డలోని ఎంఎంఆర్.షాదీకానాలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్య శాల, డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో 50 ఏళ్ల పైబడిన వారికి ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పుల, నడుము నొప్పి, అర్శమొలలు, మోకాళ్ల నొప్పులు, కంటి సంబంధ సమస్యలు, శ్వాస కోశ వ్యాధులు తదితరాలకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్ ఎండి.బాబా ఫక్రోద్దీన్ ,



సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షులు కానుగుల వెంకటయ్య, షాదీఖానా చైర్మన్ ఎండి.ఖలీల్, ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీవల్లి, యునాని డా॥సల్మా సుల్తానా, డా॥గీత, కాటం రాజు, డా॥నరేష్, జయంత్, ఫార్మసిస్టు మేర్సీ గీతాంజలి, శ్రీనివాస్, శ్రీదేవి, ఆశా వర్కర్లు, నర్సింగ్ స్టాఫ్, పారిజాత, మంగ, రేణు, హనుమంత్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు అయ్యాయి. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామశివారులో గుర్తు తెలియని వ్యక్తి (55) అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్ వెంట వస్తున్న క్రమంలో వరంగి మధుబాబు అనే వ్యక్తి బైక్‌తో ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు గ్రామ కార్యదర్శి పాక రాజశేఖర్‌యాదవ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చెరువులో పడి మహిళ మృతి


తిరుమలగిరి 21 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన వెలిశాల గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బుర్రి రాజమ్మ(53) బర్లను మేపడానికి వెళ్లగా బర్లు చెరువులోకి వెళ్లగా వాటిని బయటకు వెళ్లగొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారని తెలిపారు.

## సిలిండర్ పేలి ఆస్తి నష్టం

తిరుమలగిరి 21 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలి ఆస్తి నష్టం జరిగిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. బాధితులు చెరుకు సైదులు రాత్రి వంట చేసి గ్యాస్ ఆఫ్ చేయకుండా విద్యుత్ పోవడంతో కొవ్వొత్తి వెలిగించి బయటకు వెళ్లారు. అందరు బయట ఉన్న సమయంలో సిలిండర్ పేలడంతో ఇంటి రేకులు లేచిపోయాయి. ఇంట్లో ఉన్న సామాగ్రి ధ్వంసమయ్యాయి. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

## సంస్థాన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్నకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమాలతో పాటు తొలి దశ,మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో కీలక ఉద్యమ కారుడయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పదవులను తృణ ప్రాయంగా వదిలేసిన మహోన్నత వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరపల్లి శివాజీ, వంగరి రఘు, సూరపల్లి వెంటకేశం, దోరనాల అంజయ్య, మేకని రామకృష్ణ, సూరపల్లి జవహర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు సూరపల్లి జనార్ధన్, మోహన్, విడం వెంకటేశం, దోర్నాల భిక్షపతి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, పగిడిమర్రి మల్లేష్, చిలుకూరి శ్రీను, గంజి వేణు, సింగం భాస్కర్, గర్దాసు రాఘవేందర్, విడం చిన్న వెంకటేశం తదితరులున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



దేశ స్వాతంత్ర్య సమరయోధులు, రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని చిన్నకొండూరు చౌరస్తాలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఈ ప్రాంతానికి మంత్రిగా, చేనేత నాయకుడిగా కార్మికులకు, చేనేత రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి పరమేష్, నాయకులు వర్కాల వెంకటేశం, సుంకరి జంగయ్య, నల్ల పర్వతాలు, సుర్వి నర్సింహా, సిలివేరు రాజు, యాట వెంకటేశం, పాశం రఘుపతి, బోడుల గణేష్, గుర్రం రవీందర్, గోశిక రవి, గుర్రం నర్సింహా, అమృతం దశరథ, గోశిక నర్సింహా, గోశిక ధనుంజయ్య, గోశిక పాండు, గోశిక కరుణాకర్, ఎరుకల రాములు, జెల్లా దశరథ తదితరులున్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

బీబీనగర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు బట్టుగూడలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 25,26 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 25న అండర్ 14,17 విభాగాల్లో బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు, 26న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకుని క్రీడల్లో పాల్గొనాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

## కొండా లక్ష్మణ్‌కు బిజెపి ఘన నివాళ్లు..

చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన సాధన కోసం పాటుపడాలని పలువురు బిజెపి నాయకులు అన్నారు. బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో చూపిన విరోచిత ఉద్యమ స్ఫూర్తిని ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దూదల భిక్షం, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చినుకని మల్లేశం, ఊడుగు యాదయ్య, దాసోజు భిక్షమాచారి, కె.అశోక్, భిక్షపతి, వనం ధనుంజయ్య, కాసుల వెంకటేశం, ఉప్పు ఆంజనేయులు, శ్రీశైలం, బాతరాజు సంజీవ, శ్రీశైలం, శేఖర్, శివప్రసాద్, భాస్కర్, వంశీ, నాగరాజు, బన్నీ తదితరులున్నారు.

## గూడూరులో ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరం

బీబీనగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం గూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డా॥చంద్రారెడ్డి సమక్షంలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డా॥సాయి శోభ పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా॥జిఆర్.శ్రావణ్‌కుమార్, వైద్యాధికారి డా॥మనీషా, సంపదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, అరుణబాయి, నర్సయ్య, వెంకటరమణారెడ్డి, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలి

: తపస్ రాష్ట్ర నాయకులు పెంటయ్య



సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టమౌతుందని తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్లంపల్లి పెంటయ్య అన్నారు. నారాయణపురంలో శనివారం తపస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా ఆధ్వర్యంలో సభ్యత్వ అభియాన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగం పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అనంతరం నారాయణపురంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మన్నెం నరేందర్‌రెడ్డి, వట్నాల కుమారస్వామి, అశోక్‌రెడ్డి, బేతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విధులను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తేనే గుర్తింపు

*నడిగూడెం, సెప్టెంబర్21,ప్రభాతవార్త :*



విధులను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తేనే గుర్తింపు లభిస్తుందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.వాణి అన్నారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీ, పదోన్నతులపై వెళ్ళిన రేణుక, నిర్మల, స్వాతి, మాణిక్యమ్మలను శనివారం ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని పట్టు శాలువాలతో సన్మానించారు. ప్రిన్సిపల్ వాణి మాట్లాడుతూ .. ఇక్కడ పనిచేసిన కాలంలో విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించారని అన్నారు. నైపుణ్యాలను పెంపొందించడంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. వారి సేవలను కొనియాడారు. వీడ్కోలు, సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ .. ఇక్కడ పనిచేసిన కాలంలో సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ.వెంకటేశ్వర్లు, సుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తమ్మినేని రమేష్ మృతి సీపీఐ పార్టీకి తీరనిలోటు

*కోదాడ ప్రభాతవార్త:*



కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు తమ్మినేని రమేష్ మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటు అని కోదాడ మండల సీపీఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొల్లుప్రసాద్, దొడ్డా వెంకటయ్యలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన తమ్మినేని రమేష్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. కాగా శనివారం తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ ఆధ్వర్యంలో రమేష్ నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం బత్తినేని హనుమంతరావు మాట్లాడుతూ.. తమ్మినేని రమేష్ మృతి బాధాకరమని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. తమ్మినేని రమేష్ కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని సేవలు చేశారని, అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. సంతాపాన్ని తెలియపరిచిన వారిలో పోతురాజు సత్యనారాయణ, కమతం పుల్లయ్య, బత్తినేని శ్రీనివాసరావు, గొట్టేముక్కల కోటి నారాయణ, కొండా కొటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ, కమతం మురళి, పసుపులేటి గోవిందరావు, గోసు దిబ్బయ్య, మాతంగి గాంధీ, మాతంగి ఏసు, యలగందుల శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నిధులతో డ్రైనేజీని పునరుద్ధరించండి

*కోదాడ ప్రభాతవార్త:*

ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా హుజూర్నగర్ రోడ్డులో డ్రైనేజీల నుండి నీరు పొంగి రహదారులపైకి రావడంతో మున్సిపల్ అధికారులు డ్రైనేజీల నుండి స్టిల్ట్ తీయడం జరిగింది. ఈ క్రమంలో డ్రైనేజీలను పగలగొట్టడం జరిగింది. ప్రస్తుతం డ్రైనేజీలను పగలకొట్టడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హుజూర్నగర్ రోడ్డుల గల షాపుల యజమానులు డ్రైనేజీలను తిరిగి మున్సిపల్ నిధులతో పునరుద్ధరించాలని వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావుతో కలిసి మున్సిపల్ కమీషనర్ రామదేవికి శనివారం వినతిపత్రం అందజేశారు. అధికారులు వినతిపత్రం అందజేసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ తీపిరిశెట్టి సుశీల రాజు, ముడియాల భరత్ రెడ్డి, డాక్టర్ సుబ్బారావు, త్రివేది, మెళ్ళ చెర్వు కోటేశ్వర రావు తదితరులు ఉన్నారు.



## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది

*మునగాల ప్రభాతవార్త:*

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక ఆదర్శ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు



తప్పవు అన్నారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు కల్పించడం తీర్చిదిద్దడంలో వీరి పాత్ర వర్ణించ లేనిది అన్నారు. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు తప్పక లభిస్తుందని అన్నారు. పాఠశాలలో 11 సంవత్సరాల పాటు విద్యార్థులను తీర్చిదిద్దడంలో వీరు చేసిన సేవలు అభినందనీయమన్నారు. ప్రైవట్ పాఠశాలలకు దీటుగా సాధించడం గొప్ప విషయం అన్నారు. బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ సాయి ఈశ్వర్, ఉపాధ్యాయులు అంబేద్కర్ నాగేశ్వరరావు, మల్లికార్జున్, లక్ష్మీనారాయణ, లక్ష్మీ ప్రసన్న తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్, పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా అవగాహన

*మునగాల ప్రభాతవార్త:*



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి డి.శిరీష ఉప ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జిల్లా పరిషత్ సూర్యాపేట విజయరామపురం గ్రామంలో ర్యాలీలో పాల్గొని పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యముపై సమీక్షించి ఇంటి ఇంటింటి చెత్త కలెక్షన్‌లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం ఇంటింటి వద్దనే పూర్తి చేయాలని, సాగరేషన్ షెడ్డులో సక్రమమైనపద్ధతిలో చెత్త వేరు చేయాలని, కంపోస్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని జ్వరాలపై ఏఎన్ఎంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రంగా ఉన్నచో క్రమశిక్షణ చర్యలు గైకొనబడునని గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలిపారు. రేపాల గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ మంచినీటి ట్యాంకుల్ని చుట్టూ పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. పనిచేయని సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తపరిచారు. అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ రికార్డులని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి శైలజ, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, బ్రహ్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కెజిబివిలో పోషణ మాసం

*నాంపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త:*



పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ చింతపల్లి పరిధిలో నాంపల్లి మండలంలో కెజిబివి నాంపల్లి స్కూల్ నందు శనివారం కిషోరబాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇస్రత్ పాల్గొని పౌష్టికాహార ప్రాముఖ్యత, పరిశుభ్రత గురించి వివ రించారు. స్థానికంగా దొరికే పండ్లు, ఆకు కూరలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు వి.మమత, పి.విజయలక్ష్మి, ఎఎన్ఎం పుష్ప, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశలు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## ఎమ్మార్పీఎస్ నాయకుడి మృతికి సంతాపం

*నడిగూడెం, సెప్టెంబర్21,ప్రభాతవార్త :*



మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బండారు గురవయ్య మృతికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. మండల పార్టీ కార్యదర్శి ఏపూరి సుధీర్ శనివారం గురవయ్య భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి ఎమ్మార్పీఎస్‌కు తీరని లోటని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమించారని అన్నారు. ఆయన మృతి జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సైదులు, విజయ్, శ్రీరామ్, శ్రీకాంత్, వంశీ, మధు, రాజా, భాను, తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు

*నడిగూడెం, సెప్టెంబర్21,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంలో దోమల నివారణ చర్యలను వైద్యశాఖ సిబ్బంది శనివారం చేపట్టింది. నడిగూడెం, గురుకుల పాఠశాలలో నీరు నిల్వ ఉన్న గుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు. దీంతో దోమలను అరికట్టవచ్చుని పల్లె దవాఖానా డాక్టర్ హరినాధ్ తెలిపారు. గ్రామాల్లో, విద్యాసంస్థల్లో, ప్రధానంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీ.హెచ్.వాణి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో తొలగిన ఇక్కట్లు

**నడిగూడెం, సెప్టెంబర్21,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్9 ఎత్తిపోతల పథకానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయడంతో శనివారం విద్యుత్ శాఖ అధికారులు బిగించారు. దీంతో రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి. రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికనపై చర్యలు చేపట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించడంతో నీటి సరఫరాకు సౌకర్యం కలిగింది. కొంతకాలంగా ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో ఇబ్బందులుపడ్డారు. వరిపొలాలు సాగు చేయకుండా బీడులుగా ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, మల్లేష్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



# నాటకీయ ఫక్కీలో ట్రాక్టర్ ట్రాలీల పట్టివేత

### చోరీ కేసును చేధించిన డిండి పోలీసులు

**డిండి, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త** నాటకీయ ఫక్కీలో ట్రాక్టర్ ట్రాలీ చోరీ కేసును చేధించి నిందితులను వలపన్ని పట్టుకున్నారు డిండి పోలీసులు. ఈ కేసుకు సంబంధించి డిండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండి మండలంలోని కామేపల్లికి చెందిన అదుర్ల సందీప్ అనే వ్యక్తి తన పొలంవద్ద నిలిపివున్న ట్రాక్టర్ ట్రాలీని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని, దీనిపై విచారణ జరిపి ట్రాలీని వెతికి పెట్టాల్సిందిగా డిండి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు అనుమానితుడై అదే గ్రామానికి చెందిన మాధవరం సంపత్‌రావును విచారించారు. కాగా శనివారం డిండి నుంచి ట్రాక్టర్ ట్రాలీతో వెళ్తుండగా అనుమానాస్పందంగా ఉన్న ట్రాక్టర్‌ను ఆపగా అసలు వాస్తవం వెల్లడైంది. అయితే ఇందులో అనుమానితునిగా వున్న కామేపల్లికి చెందిన మాధవరం సంపత్‌రావు ట్రాలీని చోరీ చేసి నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలోని గట్టుతుమేన్‌కు చెందిన బొలగం శ్రీనుకు ఇవ్వగా ఆయన ట్రాక్టర్‌కు ట్రాలీని బిగించుకుని వెళ్తుండగా పట్టుకున్నారు. అదేవిధంగా గతంలో ఇదే సంపత్‌రావు గత రెండు మాసాల క్రితం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన కడారి బాబు సహాయంతో తెలకపల్లి మండలంలోని పర్వతగిరి గ్రామంలోనుంచి ట్రాలీని చోరీ చేయగా



దీనిపై కర్నూల్ జిల్లా తెలకపల్లిలో కేసు నమోదైంది. అయితే అక్కడ చోరీ చేసిన సదరు ట్రాలీని సంపత్‌రావు సహాయంతో దేవరకొండ మార్కెట్ యార్డులో నిలిపివుంచారు. దీంతో ఇట్టి కేసును చేధించిన పోలీసులు మాధవరం సంపత్‌రావు(ఎ1), కడారి బాబు(ఎ2), బొలగం శ్రీను(ఎ3)లను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అదేవిధంగా రెండు ట్రాక్టర్ల ఇంజన్లను, రెండు ట్రాలీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

*చింతపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త:*



పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం వింజమూరులో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన యాచారం జంగయ్య(42) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇందులో భాగంగా శనివారం తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా వర్షం పడుతుండటంతో చెట్టు కింద నిలుచున్నాడు. అంతలోనే ఉరుములు ,మెరుపులతో భారీ శబ్దంతో పిడుగు పడటంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. స్థానికులు గమనించి మాల్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య, ఇద్దకు కుమార్తెలు ,ఒక కుమారుడు ఉన్నారు.ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబంలో విషాధఛాయలు అలుముకున్నాయి. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తీరనున్న ప్రయాణికుల వెతలు

### ఎంపిడిఓ చొరవతో బస్టాప్ నిర్మాణం



**కట్టంగూర్,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపైవున్న కట్టంగూర్ మండల కేంద్రంలో నిలువునీడ లేకుండా ఉండటంతో నల్లగొండ, నార్కట్‌పల్లి,¬ హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు ప్రయాణించాలనుకునే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఎండలో ఎండుతూ, వర్షంతో తడుస్తూ బస్సు వచ్చేవరకు వేచియుండాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో స్పందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ), కట్టంగూర్ ప్రత్యేక అధికారి పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు అంగడి ముందు భాగంలో హైవేపై బస్టాప్ నిర్మాణం చేయించారు. ఇనుప పైపులను బిగించి రేకుల షెడ్డును వేయించి ప్రయాణికులు కూర్చునే విధంగా కుర్చిలను ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ శనివారం పూర్తి సమయాన్ని కేటాయించి పనులను దగ్గరుండి చేయించడంతో ప్రజలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా పలువురు ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావును, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్‌ను అభినందిస్తున్నారు.

## శ్రీధర్‌రెడ్డి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల, రేగట్టెల పరామర్శ

### నూకల పుష్పమ్మకు ఘననివాళులు



కట్టంగూర్, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త మండలంలోని మునుకుంట్లకు చెందిన తెలంగాణ తెలుగుదేశంపార్టీ భువనగిరి పార్లమెంటరీ కోకన్వీనర్ నూకల శ్రీధర్‌రెడ్డి మాతృమూర్తి నూకల పుష్పమ్మ మృతిచెందిన విషయం విదితమే. శనివారం నూకల ఇంటికి విచ్చేసిన నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కంచర్ల భూపాల్‌రెడ్డి,నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,నూకల సుధాకర్‌రెడ్డి తదితరలు పుష్పమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని ఓదార్చారు. అదేవిధంగా నివాళులర్పించిన వారిలో టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు ఉన్నారు. యాతాకుల అంజయ్య, నక్కా రాంభూపాల్, మిట్టపల్లి శివశంకర్, ఎడ్ల రాములు, వెంకటేశ్వర్లుదుప్పెల్లి పరుశయ్య, తోటకూరి యాదయ్య, ముప్పిడి యాదయ్య,లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## లక్ష ఎకరాలకు నీరందించే ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి- తుమ్మల


*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లక్ష ఎకరాలకు నీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ప్రాజెక్టు విషయంలో కాలువలు ఇంకా పూర్తి కావలసిఉందని, కాల్వల పనులు పెండింగ్ ఉన్నవని, పనులు పూర్తయిన కాలువలకు లైనింగ్‌లు, సిసి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నటువంటి రైతాంగానికి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా 2 లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇస్తూ అర్హులైన రైతు లందరికీ రుణమాఫీ వర్తింపచేయాలని కోరారు.రైతుభరోసాను తక్షణమే అమలు చేయడంతో పాటు పేదలందరికీ రేషన్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువలను పూర్తి చేసి మండలానికి నీళ్ళు అందించాలని డిమాండ్ చేశారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులను వెంటనే చేపట్టి ప్రజలకు రవాణాకు అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, పెంజర్ల సైదులు, యస్.ఆర్.వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శి చెరుకు పెద్దులు, అరూరి శ్రీను, నాయకులు చింతపల్లి బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



## డిండి యువత చేయూత

*డిండి,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త*



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండిలో ఎవరు మృతిచెందిన కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికి ఏదో ఒకరంగా సహకరించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన డిండి యువత చేయూత సభ్యులు శనివారం డిండికి చెందిన ఎడ్ల మాధవ్ మృతిచెందడంతో రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పున్న దినేష్,బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్,గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్,నూనె జనార్ధన్,కొంపెల్లి వేణుగోపాల్,కొత్ర మధు,దుబ్బ రవి,గుర్రం శేఖర్, కటికర్ల లింగమయ్య,డిజె మల్లేష్,మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్, బిక్కుమండ్ల రంగయ్య, నూకం ఆంజనేయులు,బొల్లే శైలేష్, పులిగిల్ల శ్రీపతిరావు, రమేష్ గోల్డ్, మాడిశెట్టి సత్యం(ఎస్ఐ) తదితరులు పాల్గొన్నారు.

## నిష్ఠగా పూజలు చేసిన అర్చకులకు సన్మానం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో వినాయక నవరాత్రులు ఎంతో ఘనంగా వైభవంగా గత 15 రోజులుగా నిర్వహిస్తున్నారు.49 సంవత్సరాలుగా ఇక్కడ గణనాధుని నెలకొల్పుతూ పూజలు నిర్వహిస్తున్నారు కమిటి సభ్యులు.గత 15 రోజులుగా మండలంలోనే అతి పెద్ద వినాయకుని వద్ద ఎంతో నిష్ఠగా పూజలు చేసిన అర్చకులు ఉత్తరపల్లి నరసింహ్మాచార్యులు , ఉత్తరపల్లి మణికంఠాచార్యులుకు ఉత్సవాల ముగింపు సందదర్భంగా శనివారం వేణుగోపాల స్వామి భక్తమండలి నవశక్తి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పుల్లెంల శ్రీనివాస్, పబ్బతి శేఖర్, పుల్లెంల మహేశ్, వెంకట్, మధు, కొప్పు యాదగిరి, వెంకన్న, వడ్డెగోని నర్సింహ్మా, నవశక్తి యూత్ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విశ్రాంత ప్రధానోపాద్యాయులు సత్తయ్య మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కూసుకుట్ల దిగ్భ్రాంతి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గిర్కాటి సత్తయ్య(85) మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ది గ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం మల్కాపురంలో నిర్వహించిన ఆయన అంత్యక్రియల్లో ఆయన పాల్గొని మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాల్లు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.



# పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్



***చందంపేట,21సెప్టెంబర్,ప్రభాతవార్త:***

మండల పరిధిలోని కోరుట్ల , మురుపునూతల అంగన్వాడీ కేంద్రాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలను శనివారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు తెలుగు,హిందీ,ఆంగ్ల భాషల్లో మంచి ప్రావీణ్యం లభించేవిదంగా ఉపాద్యాయులు కృషి చేయాలని అన్నారు. దీంతోపాటు గణితంలో కూడా పట్టు వచ్చేలా ప్రయత్నించాలని అన్నారు.ఉపాద్యాయులు పాఠశాలకు వెళ్లగానే తమ సెల్‌ఫోన్‌లను ప్రధానోపాద్యాయునికి ఇవ్వాలని, వెళ్లేటప్పుడు మాత్రమే తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ప్రభుత్వం అందించే మద్యాహ్న భోజనం మంచిగా పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్‌లలో నాణ్యమైన పోషకాహారం గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల ఇస్తున్నా లేదా అనే విషయాన్ని రికార్డులు పరిశీలించారు.అదేవిదంగా విద్యార్థులకు ఆటంకాలు కలుగకుండా విధులు నిర్వహించాలని , ఏమాత్రం ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఉపాద్యాయులను ఈ సందర్భంగా సున్నితంగాహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రాములు,అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుడతాం

...సిపిఎం నూతన శాఖ కార్యదర్శులు



**చండూరు(గట్టుప్పల,21సెప్టెంబర్,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుడతామని సిపిఎం గట్టుప్పల మండల నూతన శాఖ కార్యదర్శులు కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,పెదగాని నరసింహ అన్నారు.గట్టుప్పల మండల కేంద్రంలో శాఖ మహాసభలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్లు ,ఇండ్ల స్థలాలను ,రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు,ఇవ్వాలని,తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.బిజెపి ,కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చి మోసం చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. గట్టుప్పల మండలంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. గట్టుప్పల్,పుట్టపాక మద్యన ఉన్న ఫార్మా కంపెనీ వద్దని పోరాటాలు నిర్వహించామని వారు అన్నారు.ఈ దేశంలో బిజెపి పార్టీ ప్రమాదకరమని, ఈ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి పార్టీని ఓడిం చడం కోసం కృషి చేస్తామని వారు అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తామని వారు అన్నారు.

## గాంధీజీలో రెయిన్‌బో వేడుకలు


...ఇంద్రధనస్సు రంగులతో మెరిసిన విద్యార్థులు



**చండూరు,21సెప్టెంబర్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో శనివారం వినూత్న కార్యక్రమం జరిగింది.నర్సరీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్య క్రమాల్లో భాగంగా చిట్టిపొట్టి చిన్నారులు అందమైన ముద్దు గుమ్మలు ఇంద్రధనస్సు ఆకారంలో 7 రంగుల దుస్తులు ధరించి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి మనిషి జీవితంలో భాగమని,ప్రకృతికి మన జీవితంలో విడదీయలేని అనుబంధం ఉందని ఇంద్రధనస్సులోని ఏడు రంగులు కలిస్తే రంగు తెలుపు అని ఇది శాంతికి స్వచ్ఛతకు చిహ్నామని అన్నారు. ఇంద్ర ధనస్సు మానవజాతికి నూతన ఉత్సాహం,ఉత్తేజం ఇస్తుందని ,ఇంద్రధనుస్సులా విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా రంగుల మయంలా, స్పూర్తి దాయకం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్య నారాయణమూర్తి, ఇన్చార్జ్ కందుల కృష్ణయ్య,పులిపాటి రాధిక, విజయకుమారి, ఇతర అధ్యాపక బృందం,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కుంభం కృష్ణారెడ్డి పరామర్శ

***నాంపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త:***



నాంపల్లి మండల కేంద్రంలో ఇటీవల చనిపోయిన పలువురు మృతుల కుటుంబాలను శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జింకల యాదయ్య ముదిరాజ్ కుటుంబాన్ని, ఉప్పరిగూడెంలో పంగ చిన్న కొండయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబా లకు సానుభూతి తెలియజేస్తూ ,వారిని ఆదుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్యగౌడ్, నాంపల్లి హనుమంతు, ఎదుల్ల రాములు,గాదెపాక రమేష్,పన్నాల మల్లయ్య, దోటి సత్తయ్య,బెల్లి సత్యయ్య, ఈద శేఖర్, జింకల యాదయ్య, రాశిపాక వెంకటయ్య ,గాదేపాక వేలాద్రి,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిభిరం

***చింతపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త:***

చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ 336/2024 ఆధ్వర్యంలో ఈ నెల 23 సోమవారం అక్షర ఐ హాస్పిటల్ అండ్ ఆప్టికల్స్ దేవరకొండవారి సహకారంతో వైద్యరంగంలో అనుభవం కలిగిన హైద్రాబాద్ డాక్టర్‌లచే ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ప్రెస్ అసోసియేషన్ కమిటి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వైద్య శిభిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు, లేజర్ సర్జరీ ద్వారా కంటి ఆపరేషన్‌లు ఉచితంగా చేయబడతాయని తెలిపారు.చింతపల్లి మండల,పరిసర ప్రాంత ప్రజలు ఈ కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,వివిద పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు ,అధికారులు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.




## మునుగోడు వార్త

## కొండా లక్ష్మణ్ బాపూజికి ఘన నివాళి

...బిఆర్ఎస్ జిల్లా నాయకులు లింగంగౌడ్



**మర్రిగూడ,21సెప్టెంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 21వ వర్థంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరకు లింగంగౌడ్ శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉధ్యమంలో పాల్గొని అవే విలువలు తమ జీవితాంతం పాటించి ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశం గర్వించదగ్గ నేత అని బడుగు బలహీన వర్గా స్పూర్తి ప్రధాత, మానవతావాది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నేతలు గడ్డం రమేష్‌నేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మాకం చంద్రశేఖర్‌నేత, రమేష్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ మాసం కార్యక్రమం

***మర్రిగూడ,21సెప్టెంబర్,ప్రభాతవార్త:***



మండలంలోని రామ్‌రెడ్డిపల్లి,శివన్నగూడెం గ్రామాలలో శనివారం అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు రక్తహీనత గురించి అవగాహన కల్పించారు.చిరు ధాన్యాలు,పప్పు దినుసులు,ఆకు కూరలు,పాలు పండ్లు పిండి పదార్థాలు కలిగిన ఆహారం తీసుకుంటే ఐరన్ లోపం నివారించ వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన ,అక్షరా భ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్‌లు యశోద, శ్రీలత, ఉపాద్యాయులు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ నజీరా,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, హెల్త్ సిబ్బంది,తల్లులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణనాధునికి పూజలు

***చండూరు రూరల్,21సెప్టెంబర్,ప్రభాతవార్త:***

గణేష్ ఉత్సవాల సందర్భంగా చండూరు మండలంలో గల తాస్కానిఇగూడెం గ్రామంలో 15వ రోజు పూజా కార్యక్రమం టిడిపి జిల్లా నాయకుడు అబ్బనబోయిన అంజయ్య యాదవ్ సాయమ్మ దంపతులు ,అబ్బనబోయిన రమేష్ దివ్య దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు ప్రభాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** పోషకాహారం తీసుకుంటేనే గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా తెలిపారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, ఏపూర్, ఎలికట్టె గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని శనివారం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండటానికి అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న చిరుధాన్యాలతో చేసిన వంటకాలు, పోషకాహార పదార్థాలను ప్రదర్శించి వారికి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఆయా గ్రామాల్లో పలువురు మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పాలు, చిరుధాన్యాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో మానసిక ఎదుగుదల బాగుడటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని దీంతో పిల్లలు ఏకాగ్రత కలిగి చురుగ్గా ఉంటారని తెలిపారు. చిన్నారులు పెరిగే కొద్ది శిశువుకు ఇచ్చే ఆహారం మెత్తగా సులభంగా తినేలా ఉండాలని, ఇంట్లో వినియోగించే బియ్యం, గోదుమలు, జొన్నలు, సజ్జలు లాంటి ధాన్యాలు, పెసర, శనగ, పుట్నాలు తదితర పప్పు దినుసులు, వేరుశనగ, నువ్వులు, చక్కెర, బెల్లం తదితర వాటితో అదనపు ఆహార పదార్థాలను తయారు చేసి





అందించడం వలన పోషకాలు సమృద్ధిగా అందుతాయని వివరించారు. చాలా మంది మహిళలు రక్తహీనతతో బాధ పడుతున్నారని, దీనిని అధిగమించడానికి మన చుట్టూ ఉండే ఆకుకూరలు, మునగ, ఉసిరి, జొన్నలు, సజ్జలు ఇతర చిరుధాన్యాలు తినాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పంతంగి కరుణాకర్‌గౌడ్, ఏఎన్ఎంలు పార్వతి, అండాలు, రిబ్కా, స్వరాజ్యం, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ, పరమేశ్వరి, సైదమ్మ, సరిత, మంగమ్మ, ఉపాధ్యాయులు, జయంతిమాల, చేపూరి దయాకర్, సంపూర్ణ, ఆశకార్యకర్తలు ఆమని, కవిత, విజయ, ఆయా గంగాదేవి, పూలమ్మ, తల్లులు, గర్భవతులు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయటం మానుకోవాలి

కేతేపల్లి, సెప్టెంబర్21, ప్రభాతవార్త:



మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొర్లపహాడ్ గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లే పనిలో ఉన్నారు. తొమ్మిదున్నర సంవత్సర కాలంలో అధికారంలో బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదు. 6 గ్యారెంటీల స్కీమ్‌లు మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ 6 గ్యారెంటీలు అమలు చేయటంలో విఫలమైనదని చెప్పటం 6 గ్యారెంటీలకు సంబంధించి 5 గ్యారెంటీలు అమలు చేయటం అమలైన ఆరు గ్యారెంటీలను బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కండ్లకు కనపడుటలేదా ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత 200యూనిట్‌ల కరెంటు, 10లక్షల ఆరోగ్య భీమా, రైతు రుణమాఫీ, ఉచిత 500 గ్యాస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ పార్టీలు నాయకులు కాంగ్రెస్ పార్టీపై అదే పనిగా బురద జల్లే పనిలో ఉన్నారు. మా నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా అమలు చేస్తున్నారు. మీరు తొమ్మిదున్నర సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు 3ఎకరాలు భూమి, నిరుద్యోగభృతి ఇవ్వకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అభివృద్ధి పదంలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాక్యలు చేయటం సమంజసం కాదు. ఇప్పటికైనా మీ వక్ర బుద్ధిని మార్చుకోంది లేకపోతే ప్రజలు మిమ్ములను క్షమించరు. ఈ కార్యక్రమంలో మండల పార్టీలు అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, మాజీ ఎంపిటిసి బొజ్జ సుందర్, యడ్ల ప్రవీణ్, బీమారం గ్రామశాఖ అధ్యక్షులు నోముల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

ఏఎన్ఎం సరస్వతీ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు పోషక





విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని ఏఎన్ఎం సరస్వతి సూచించారు. చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హెచ్ఎం కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషక విలువలు ఉన్న ఆహారంపై అవగాహన కల్పించారు. పోషక పదార్థాల ప్రయోజనాలను వివరించారు. తక్కువ ఖర్చుతో వినియోగించడం ఎలా అనే దానిపై పలు సూచనలు చేసి ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణీలు, బాలింతలు 3 నుంచి 6 ఏండ్లు లోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. పోషణమాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్లు వంటి వాటితో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సైదమ్మ, నవనీత, ఆశాకార్యకర్త స్రవంతి, విద్యావాలంటీర్లు శాంతి, అనురాధ, ఆయా ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్య విద్యామందిర్‌లో తెలుపు రంగు దినోత్సవం



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో శనివారం తెలుపు రంగు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తెలుపు రంగు దుస్తులు ధరించారు. తెలుపు రంగుకు సంబంధించిన వస్తువులను, ప్రత్యేకంగా తయారు చేసిన ఆకృతులను, ఆహార పదార్థాలను ప్రదర్శనలో పెట్టారు. ఆపాఠశాల ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ విద్యార్థులకు తెలుపు రంగు విశిష్టతను తెలిపారు. విద్యార్థులకు తెలుపు రంగుపై అవగాహన కల్పించేందుకు వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఆపాఠశాల ఉపాధ్యాయుడు మునుకుంట్ల వేణు ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లకొండ రాజేశ్వరి, విద్యార్థులు ఆనంది, విన్ని క్షితిక్ష, వర్షిత, అఖిల, శివసాయి, మల్లికార్జున్, శ్రీనాథ్, విశ్వసాయి, యశ్వంత్, మత్స్యగిరి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.




## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్థంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సిలివేరు పరమేష్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడని, తెలంగాణ కొరకు మంత్రి పదవిని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఐలాపురం నరేష్, కార్యదర్శి మద్ది మధు, ఉపాధ్యక్షులు చింతపల్లి ప్రవీణ్, కోశాధికారి గూడ అఖిల్, సభ్యులు గుండ్లపల్లి వెంకన్న, బొడ్డుపల్లి శ్రీను, ఏరుకొండ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి తదితర కాంగ్రెస్‌పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో జగిని భిక్షం రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీం తదితరులున్నారు.

## విద్యాభివృద్ధికి కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సమకూర్చిన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ఫౌండేషన్ సభ్యులు శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని గొప్పస్థాయిలో రాణించాలన్నదే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని, అందుకు అవసరమైన సేవలను భవిష్యత్తులోను మరిన్ని చేపట్టనున్నట్లు చైర్మన్ తెలిపారని సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగరాజు, ఉపాధ్యాయులు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు వీరమల్ల కార్తీక్, పెంటయ్య, మహేష్, నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఎలిజాల శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యానిర్థినీలకు బాలల చట్టాలు వారి బాధ్యతలపై అవగాహన కార్యక్రమం



*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని కెజిబివి నందు బాలల రక్ష భవన్ నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పిల్లల చట్టాలు మరియు వారి సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.మంగ పోషణ మాసోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు మంచి ఆహారం తీసుకోవాలని పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి కౌన్సిలర్ శోభరాణి మాట్లాడుతూ విద్యార్థినీలకు బాలల చట్టాలు మరియు బాధ్యతలు తెలుసుకోవాలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని ప్రతి ఒక్కరు భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నతస్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలని చెప్పారు. సేఫ్ టచ్ మరియు అన్ సేఫ్ టచ్ మరియు డిసిపియు ఆక్టివిటీస్ గురించి అవగాహన కల్పించారు. పాఠశాల దశలో విద్యార్థి పూర్తిస్థాయి అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలని భవిష్యత్తు తల్లిదండ్రుల, సమాజం మరియు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. స్పెషల్ ఆఫీసర్ సుష్మిత మాట్లాడుతూ ఈ పాఠశాల దశలో పిల్లలు తీసుకున్న నిర్ణయాలు మీ జీవితంలో పునాదుల్లా ఉంటాయని తెలిపారు. ఆడపిల్లలు చాలా ధైర్యంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత, వాణిశ్రీ, కళావతి, ఇందిరా, యశోద, శిరీష, సంతోష, అంగన్‌వాడీ టీచర్ కవిత, పిల్లలు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో రైస్ మిల్లులపై టాస్క్‌ఫోర్స్ దాడులు



*తిరుమలగిరి 21 ప్రభాతవార్త*

తిరుమలగిరిలోని రెండు రైస్ మిల్లులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. తిరుమలగిరిలోని శ్రీలక్ష్మి రైస్ మిల్ యజమాని 22-23 రబీ, 23-24 ఖరీఫ్ సీజన్‌లో 6634 మెట్రిక్ టన్నుల ధాన్యం వివిధ ఐకెపి, పిఎస్ఎస్ కేంద్రాల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసి మర పట్టించడానికి ఈ మిల్లులకు పంపించారు. 6591 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ లేదని తేల్చారు. ఈ ధాన్యానికి సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సిఎంఆర్ బియ్యం 4416 మెట్రిక్ టన్నులు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ధాన్యం మిల్లులో నిల్వ లేకపోవడంతో దీని విలువ 23 కోట్ల 40 లక్షల రూపాయలు అధికారులు లెక్క తేల్చారు. అలాగే హర్షిత రైస్ మిలన యజమాని తునికిపాటి వినయ్‌కుమార్ 21-22 రబీ, 22-23 రబీ సీజన్‌లో వివిధ కొనుగోలు కేంద్రాల నుండి 8424 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం మర పట్టించడానికి మిల్లుకు పంపించారు. 4493 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులో నిల్వ లేకపోవడంతో ప్రభుత్వానికి ధాన్యానికి సంబంధించి 3010 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ధాన్యమే లేకపోవడంతో దీని విలువ 16 కోట్ల 28 లక్షలు అధికారులు లెక్క తేల్చారు. సిఎంఆర్ బియ్యం ఇవ్వకుండా ఈ రెండు మిల్లుల యజమానులు ధాన్యాన్ని పక్కదారి పట్టించినందుకు టాస్క్‌ఫోర్స్ అధికారుల సూచన మేరకు సివిల్ సప్లయ్ అధికారులు తిరుమలగిరి ఎస్ఐ సురేష్‌కు కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ తనిఖీలో టీం లీడర్ అంజయ్య, బెనర్జీ, సూర్యాపేట డిఎస్ఓ, డిటిఎస్ కళ్యాణ్, డిప్యూటి తహసీల్దార్ జాన్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధన లక్ష్మణ్‌బాపూజీ : ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన తొలి, మలి ఉద్యమ నేత, చేనేత పితామహులు అచార్య కొండాలక్ష్మణ్‌బాపూజీ సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) అన్నారు. శనివారం లక్ష్మణ్‌బాపూజీ 12వ వర్ధంతిసందర్భంగా అయన విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాల వేసి





నివాళులర్పించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు తమ జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులని, తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా భావించిన అయన తెలంగాణపోరాటంలోనూ, చట్ట సభల్లోను అనునిత్యం ప్రజా సంక్షేమం కొరకు ప్రజల పక్షాన పోరాడినమహానేత అని కొనియాడారు. అయన స్ఫూర్తితో సాధన కొరకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకూరి బాలు, బావండ్ల పాండు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం కమిటి అధ్వర్యంలో స్వర్గీయ అచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 12వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ కోసం లక్ష్మణ్‌బాపూజీ తన జీవితంఅంకితం చేశారని, పోరాటంలో ఉన్న చట్ట సభల్లో ఉన్నా అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం పరితపించిన మహా నేత అన్నారు. ఈ కార్యక్రమంలో కొంగిరి నారాయణ, స్టీరింగ్ కమిటి సభ్యులు జిల్లా లక్ష్మినారాయణ, బ్రహ్మం, పున్నా వెంకటేశ్వర్లు,గురుస్వామి, ముసిని ప్రసాద్, రావిరాల శ్రీనివాస్, గుంటి బ్రహ్మయ్య, బొల్లా రామనర్సయ్య, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు జాబితా.. తప్పుల తడక..

**- వినతి అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు**

**- వెంటనే ఓటరు జాబితా సరి చేయాలి**

**- ఓటర్ల జాబితాలో తప్పులు, కుప్పలు తెప్పలు**

**- మృతి చెందిన వ్యక్తులకు ఓటు రావడం ఏంటి?**

*చింతలపాలెం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

పంచాయితీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని మండల పరిధిలోని దొండపాడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం తహసిల్దార్ సురేందర్‌రెడ్డికి వినతి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికలు ఉద్దేశించి విడుదల చేసిన ఓటర్ల జాబితాలో చిత్ర విచిత్రాలు వెలుగు చూస్తున్నాయని అన్నారు. ఎన్నికల సంఘం తుది జాబితా ప్రకటించినా కుప్పలు తెప్పలుగా తప్పులు దొర్లుతూనే ఉన్నాయి. మృతుల పేర్లు, డబుల్ ఓట్లు, స్థానికేతరులకు ఓట్లు ఇలాంటి అవకవతలు అలాగే ఉన్నాయన్నారు. గత కొన్ని రోజుల క్రితం విడుదల చేసినఓటర్ల తుది జాబితాలో ఎలాంటి మార్పులు చేయకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య ప్రచురించిన ఓటర్ జాబితాలో నూటికి 40 శాతానికిపైగా తప్పులున్నాయని, 10 సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తులకు కూడా ఓటు హక్కు రావడం విచిత్రంగా ఉందన్నారు. దీనిని బట్టి ఈ ప్రభుత్వం ఏ విధంగా పని చేస్తుందో అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా పని చేస్తూ ప్రజా పాలనను ప్రజలకు అందించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు సక్రమంగా ఓటర్ జాబితాను తయారు చేయాలని ఎమ్మార్వోకు అందించిన వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో దొండపాడు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు నన్నెపంగు సత్యం, నాయకులు తోట శేషు, రమేష్‌లు పాల్గొన్నారు.






# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



***నల్లగొండ, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:***

తెలంగాణ కోసం అహర్నిశలు తపించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ కేంద్రం హైదరాబాద్ రోడ్డు, పాల కేంద్రం వద్ద ఉన్న బాబుజీ విగ్రహాంకు పూలమాల వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పంకజ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యాక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్రోద్యమ పోరాటంలో నిజాం వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో, తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన తొలిదశ మలిదశ పోరాటాలలో పాల్గొన్న గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ తొలిదశ పోరాటంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప ్ప త్యాగజీవి అని అదేవిధంగా చేనేత కార్మికుల కోసం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించిన నాయకుడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సిలుపోలు వెంకటపతి, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, జెల్లా భిక్షం, మిర్యాల సోమయ్య, చిలువేరు చంద్రయ్య, మేకల యాదన్న యాదవ్, జి. అజయ్ యాదవ్, గంజి భిక్షమయ్య, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన సతీష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సదాశివ, వీరమల్ల భాస్కర్, వీరమల్ల నాగరాజు గౌడ్, వల్లకీర్తి శ్రీనివాస్, మూడ సైదులు, కస్తూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి



**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పనితీరు మెరుగుపడేలా సంక్షేమ శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్ట పరచడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణ తీరుపై పట్టణంలో తమ నివాసంలో శనివారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. హాస్టల్లో నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకొని, పదవ తరగతి వార్షిక పరీక్షలలో సాధించిన ఉత్తీర్ణత గురించి ఒక్కో హాస్టల్ వారిగా ఆరా తీశారు. విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన బాద్యత సంక్షేమ అధికారులపై ఉందన్నారు. మెరుగైన ఉద్యోగ అవకాశాలు దక్కించుకునేలా విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. ప్రతి విద్యార్థి మెరిట్ సాధించేలా చొరవ చూపాలని తెలిపారు. ప్రతి వసతి గృహంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని, హాస్టల్లో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా సమీక్షిస్తూ అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని ఎక్కడైనా లోటుపాట్లు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్‌సిఓలు, సంబంధిత హాస్టళ్ళ ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

***చింతపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త:***

డివిజన్ స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కదుకుంట్ల అనంతరెడ్డి అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జెడ్పీహెచ్ఎస్‌లో ఆయన ఆధ్వర్యంలో శనివారం దేవరకొండ డివిజన్ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల కార్యాచరణపై గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25,26 తేదీల్లో డివిజన్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు కుర్మేడు పాఠశాలలో బుధ,గురువారాలు 2 రోజులు 12 మండలాలు 144 టీంలతో ఎఫ్‌జిఎస్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు అండర్ 17 బాల బాలికలకు, అండర్ 14 బాల బాలికలకు కబడ్డీ,ఖోఖో , వాలీబాల్ నిర్వహిస్తున్నట్లు , ఎఫ్‌జిఎఫ్ నియమ నిబంధనలు ప్రకారం అండర్ 14 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 01/01/2011 తరువాత పుట్టినవారు,అండర్ 17 విభాగంలో 01/01/2008 తరువాత పుట్టినవారు అర్హులని , కబడ్డి విభాగంలో బరువు అండర్ 14 బాలికలు 48 కెజిలు,బాలురు 51, అండర్ 17 విభాగంలో బాలబాలికలకు 55 కెజిల బరువు ఉన్నవారు అర్హులని తెలిపారు. గ్రామ పెద్దలు సహకరించి టోర్నమెంట్‌లో 2 రోజుల భోజన వసతి ఉప్పు శ్రీశైలం, మాజి సర్పంచ్ గౌని అంజయ్యులు,క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్,జ్ఞాపికలను మాజి తాజా సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ



యూత్ నాయకులు చిక్కొండ సాయి 10వేల రూపాయలు అందిస్తున్నట్లు ,అదేవిదంగా పలువురు పెద్దలు సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజి జెడ్పీటిసి హరినాయక్ మాట్లాడుతూ కుర్మేడు హైస్కూల్లో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు రెండవ సారి నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలకు సహకరించిన దాతలకు ఎంఈవో గురువారావు ,పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్‌జిఎఫ్ సెక్రటరీ సౌజన్య, కుర్మేడు పిడి చంద్రయ్య, కురంపల్లి పడి తస్లీమ్, మాజి జెడ్పీటిసి హరినాయక్, మాజి సర్పంచ్ గౌని జంగయ్య, చిక్కొండ సాయి ,కేతావత్ శ్రీను, బుర్రి కృష్ణయ్య, విజయ్,ఇస్తావత్ కృష్ణ ,అనంతుల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజీ వర్ధంతి

***నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త***

తెలంగాణ బాపూజీగా అందరి మన్ననలను పొందిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో శనివారం పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు. కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి సుభానుద్దీన్, పద్మశాలి సంఘం నాయకులు దుస్సా రంగయ్య, సంగిశెట్టి వేణు, మిరియాల నగేష్, విరిగిపండ్ల స్వామి, పానకాల శివ తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా మహిళ కాంగ్రెస్ డిజిటల్ మెంబర్‌షిప్ నమోదు

***నకిరేకల్ 21 ప్రభాతవార్త***



నకిరేకల్‌లో మహిళ కాంగ్రెస్ డిజిటల్ మెంబర్ షిప్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలకలంబా మరియు రాష్ట్ర అధ్యక్షులు సునితరావు ఆదేశాల మేరకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసన సభ్యులు వేముల వీరేశం సహకారంతో ఈ డిజిటల్ సభ్యత కార్యమ్రం విస్తృతంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్,

# భిక్షమయ్య కుటుంబానికి ఆర్థికసాయం

***నకిరేకల్ 21 ప్రభాతవార్త***



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 08వ వార్డులో ప్రతిష్టాపన చేసి గణపతి విగ్రహాన్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన అంతటి బిక్షమయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఓదార్చి 10 వేల రూపాయల ఆర్థికసాయం అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో చెవుగోని శ్రీనివాస్‌గౌడ్, గాజుల శ్రీనివాస్, భిక్షంరెడ్డి, బానోతు వెంకన్న, లక్ష్మినారాయణ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# నూకల పుష్పమ్మ దశదినకర్మలో పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి

**నకిరేకల్ 21 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి తల్లి నూకల పుష్పమ్మ దశదినకర్మ కార్య క్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి నక్కా రాంబనేష్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, గోపగాని వెంకన్న, గాజుల భిక్షం, అన్నారం పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మెన్ దెండె బీరప్ప, బిసి సెల్ మండల నాయకులు మల్లయ్య, అన్నారం గ్రామశాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# కిశోర బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

**-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)*

కిశోర బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని,ఎలాంటి మానసిక వత్తిడికి గురికావద్దని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. శనివారం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అవంతీపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పోషణ్‌మాసోత్సవాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని,జొన్నలు, శనగలు, బెల్లం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉంటారన్నారు.అదే విధంగా మిర్యాలగూడ మండలం అలగడప పిహెచ్‌సి డాక్టర్ మోయిద్ అధ్వర్యంలో విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్తహీతనతో బాధపడుతున్న పిల్లల రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కేజీబీవి ఎస్ఓ పార్వతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక, ఎఎన్ఎం శాంత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లుఅంజమ్మ, మణెమ్మ, అంజలి, సుజిత, ల్యాబ్ టెక్నీషియన్ సైదులు, ఆశావర్కర్, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి: ఎడిఏ దేవ్‌సింగ్

*వేములపల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)*



ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్ అన్నారు. శనివారం స్థానిక మండలకేంద్రంలోని రైతువేదికలో ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్ డీలర్లు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎరువుల క్రయవిక్రయాలు పిఓఎస్ యంత్రం ద్వారా నమోదు చేయాలని, రెగ్యులర్‌గా రికార్డు నమోదు చేయాలని, రైతులు యూరియానుఎక్కువగా వాడరాదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి రుషింద్రమణి, ఏఈఓలునితిన్‌నాయక్, బంటు సంతోష్, మల్సూర్,డీలర్లు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన:

*వేములపల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)*



కిశోర బాలికలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలనిఅంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు. శనివారం దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలో గల మంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించినకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నబాలామృతం, గుడ్లు, మధ్యాహ్న భోజనం పథకంలో సమతుల పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందుతుందన్నారు. ఆకుకూరలు,కూరగాయల వినియోగం పట్ల శ్రద్ధ వహించి విరివిగా వాటిని వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళావతి, జ్యోతి, సంజాత, ఆయా దేవకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరపాలి

**- ఆర్డీవో శ్రీనివాసులు**

*నేరేడుచర్ల సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)*



ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు వస్తే సమగ్ర విచారణ జరపాలని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ఆదేశించారు. ఆయన శ నివారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితా ఫిర్యాదులపై నిర్వహించాల్సిన విచారణ అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఫిర్యాదులపైకార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ జరపాలన్నారు. ఈనెల 26 వరకు విచారణ పూర్తి చేసి తుది జాబితా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సురగి సైదులు, ఎండీవో సోమసుందర్‌రెడ్డి, ఎంపీవో హరిసింగ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)*

స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ సమక్షంలో వైద్యాధికారి పున్న నాగిని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున ఎవరికైనా జ్వరం వచ్చి తగ్గకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అలక సరిత, కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు బానోతు లలిత, మున్సిపల్ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఏ ఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జతీన్ యాదవ్ ఎంపిక

*పెదవూర, సెప్టెంబరు 21 (ప్రభాతవార్త):*

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో అక్టోబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పెద్దవూర మండలం నాయనవాని కుంట గ్రామానికి చెందిన నడ్డి జతీన్ యాదవ్ ఎంపికయ్యారు. ఈనెల 14వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఏకశిల పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి సీబీఎస్ఈ క్లస్టర్ 7 అథ్లెటిక్స్ 5కి.మీ పరుగు పందెంలో సిల్వర్ మోడల్ సాధించాడు. ఆ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జతీన్ యాదవ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక ప్వడం పట్ల తల్లిదండ్రులు నడ్డి బాలరాజు యాదవ్, అంజలి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభి నందించారు.



## బదిలీ,పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

*మోత్కూర్ (ప్రభాతవార్త):*



ఉపాధ్యాయులు తాము పనిచేసిన పాఠశాలకు ఎనలేని సేవలు చేసి మంచి గుర్తింపు పొందాలని పాలడుగు మాజీ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య ఉద్బోధించారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో గతంలో పనిచేసి బదిలీపై ప్రమోషన్లపై వెళ్లిన ఉపాధ్యాయులకు శనివారం పీటీఎం సమావేశంలో ఘనంగా సన్మానం చేశారు. అలాగే ప్రమోషన్‌పై పాఠశాలకు వచ్చినటువంటి ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన నరసయ్య, అశోక్, మురళిలతోపాటు ప్రమోషన్‌పై వెళ్లిన జబీన్‌లకు ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. ప్రమోషన్‌పై పాఠశాలకు వచ్చిన కమలాకర్ రెడ్డి, వెంకటగిరిలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరిపెల్లి యాదయ్య, మాజీ సర్పంచ్ ఎంపీటీసీ అంతటి నరసయ్య, మాజీ ఎంఈఓ యాది రెడ్డి, ఏఐపీసీ చైర్మన్ పబ్బు అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బంగారు పథకంసాధించిన.. మిర్యాలగూడ బాలికల జట్టు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)*



ఇటీవల జరిగిన 43వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ టోర్నమెంట్లో మిర్యాలగూడ బాలికల ఉన్నత పాఠశాల జట్టుబంగారు పథకం సాధించింది. అదే విధంగా ముగ్గురు క్రీడాకారులు ఏకంబరేశ్వరి, అలీనా, భవ్యశ్రీలు నేషనల్స్‌కు ఎంపికై అక్టోబర్ నెలలోహర్యానాలో జరిగే నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొనున్నారు. బంగారు పథకం సాధించిన విద్యార్థినీలను శనివారం నల్లగొండడిఈఓ బి.భిక్షపతి, ఎంఇఓ బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, పాఠశాల పిడి జె.ఇందిర, సావిత్రి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త)*

దామరచర్ల మండలకేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడుధనావత్ ప్రకాష్‌నాయక్ కోరారు. ఈ మేరకు శనివారం దామరచర్ల తహశీల్దార్ జవహర్‌లాల్‌నాయక్‌కువినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గిరిజన బాలుర అరకొర వసతులు అద్దె గృహాల్లో కనీస సౌకర్యాలు లేక సుమారు 500మంది విద్యార్థులుఇబ్బందులు పడ తున్నారన్నారు. తక్షణమే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనావత్ సచిన్‌నాయక్, మండల నాయకులు సంతోష్, బాలు, రమణనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర విద్యాలయంలో విద్యార్థులకు ఎన్నికలు



మోతె,21సెప్టెంబర్,(ప్రభాతవార్త): మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలో ప్రతి సంవత్సరం పాఠశాల ప్రెసిడెంట్ హోదా కొరకు జరిగే ప్రత్యక్ష వార్షిక ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విద్యాసంవత్సరంలో కూడా 10వ తరగతికి చెందిన ఇద్దరు అభ్యర్థులు పార్టీ పేరుతో పార్టీ గుర్తుతో పాఠశాల ఎన్నికల కమిటీకి ధరఖాస్తు చేసుకున్నారు. బ్యాలెట్ పేపర్‌తో ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. తీవ్ర ఉత్కంఠత నడుమ సాగిన పోలింగ్‌లో వెయ్యిమంది విద్యార్థుల ఓట్లు నమోదు కాగా, సమీప ప్రజా సేవ పార్టీ అభ్యర్థి బత్తుల దిలఅఖిల్‌పై భరత సేన పార్టీ అభ్యర్థి విద్యార్థిని నక్షత్ర 470 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ గెలుపు పత్రాన్ని పాఠశాల ఎన్నికల కమిటీ ధ్రువీకరించి అభ్యర్థి నక్షత్రకు అందజేశారు. ప్రస్తుత పరిస్థితిల్లో రాజకీయాల్లో మార్పు విద్యార్థులతోనే సాధ్యమవుతుందని ,ఎన్నికల గురించి పిల్లల్లో అవగాహన కల్పించడం కొరకు ,రాజకీయాల్లో ఆసక్తి పెంపొందించేందుకు ప్రతి విద్యాసంవత్సరంలో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ జానిమియా తెలిపారు. తమ పాఠశాల నుండి ఎంతోమంది విద్యార్థులు నవోదయ,ఆల్ ఇండియా,ఏకలవ్య,సిబిఎస్ఈ ,గురుకుల తదితర పోటీ పరీక్షల్లో ఎంపిక అవుతున్నారని ,హైస్కూల్ విద్యార్థులకు ఐఐటిలో శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులకు తగిన శిక్షణ ఇస్తున్నామని యాజమాన్యం తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడ్డ భరత సేన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం తరువాత వారికి 20 వేల నగదు పారితోషికం పాఠశాల విద్యార్థి సౌకర్యాల అభివృద్ధి నిమిత్తం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలను సజావుగా నిర్వహించిన ఉపాధ్యాయ కమిటీ సభ్యులైన షేక్ చాంద్ పాషా,తోనుకూరి మల్లేష్‌గౌడ్,,వేముల నరేష్,శారద,నవ్య, సరితలను అభినందించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన భరత సేన పార్టీ అభ్యర్థులైన ప్రెసిడెంట్ నక్షత్రను కార్యనిర్వాహక అధ్యక్షుడైన కెలోతు శ్యామ్ ప్రసాద్‌లతో పాటు సభ్యులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

సూర్యాపేట వార్త

## పరుగు పందెంలో వరుణ్‌కు గోల్డ్ మెడల్



మోతె,21సెప్టెంబర్,(ప్రభాతవార్త): హైదరాబాద్‌లో ఓయు క్యాంపస్ నందు ఈ నెల 19న నిర్వహించిన తెలంగాణ అథ్లెటిక్స్ అండర్ 16 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో మోతె మండల కేంద్రానికి చెందిన విద్యార్థి అప్పల వరుణ్ గోల్డ్ మెడల్ సాధించాడు. దీంతోపాటు నేషనల్ సౌత్‌జోన్‌కు ఎంపికైనట్లు తెలిపారు. అప్పల వరుణ్ కోదాడ పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. గోల్డ్ మెడల్ సాధించడంతో తల్లిదండ్రులు,గ్రామస్తులు ,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## అనంతారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నియామకం



తిరుమలగిరి 21 (ప్రభాతవార్త) తిరుమలగిరి మండలం అనంతారం మోడల్ స్కూల్‌కు నూతన ప్రిన్సిపాల్‌గా పెద్దకోల సంజీవ కుమార్ పిజిటి ఎకనామిక్స్‌ను నియమిస్తూ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ హైదరాబాద్ వారు ఉత్తర్వులు జారీ చేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సంజీవ్‌కుమార్‌ను నియమించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తనను ప్రిన్సిపాల్‌గా నియమించినందుకు అడిషనల్ డైరెక్టర్‌కు ఉపాధ్యాయులకు సంజీవ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



తిరుమలగిరి 21 (ప్రభాతవార్త) తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కోటచలం శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. విధులకు హాజరుకాని ఇద్దరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## వినాయకుని లడ్డూను రూ.లక్ష 16వేలకు దక్కించుకున్న గోనే విజయ్

తుర్కపల్లి (ప్రభాతవార్త): తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గోనే విజయ్ రూ.లక్ష 16 వేలతో వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కే.కరుణాకర్, లింగం ప్రభాకర్, బాలకృష్ణ, వెంకటేష్, శ్రీహరి, శేఖర్, బాబా, కళ్యాణ్, అనిల్, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కుర్రారం ఉన్నత పాఠశాలలో కౌమార పోషకాహార ఆరోగ్యంపై అవగాహన



రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండలం కుర్రారం అంగన్వాడీ కేంద్ర పరిధిలో హై స్కూల్‌లో శనివారం కౌమార పోషకాహారం ఆరోగ్యంపై బాల బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం చిరుధాన్యాలు ఆకుకూరలు కాలాల కనుగుణంగా దొరికే పండ్లు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ సానిటేషన్‌పై పిల్లలకి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ కోటిరెడ్డి, పరమేశం, సుజాత, అంగన్వాడీ టీచర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో బీజేపీ సభ్యత్వానికి అపూర్వ స్పందన



రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండలంలో పలు గ్రామాలలో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాజాపేట మండలం రఘునాథపురం, బొందుగుల, బసంతపురం గ్రామంలలో గడప గడపకు తిరుగుతూ సభ్యత్వాల నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా జనరల్ సెక్రెటరీ ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ గుజ్జ రామచంద్రము, కిసాన్ మోర్చా మెండు భగవాన్ రెడ్డి, బోగ పాండు, కట్కం నగేష్, బూరల శ్రీనివాస్, గొట్టి పాముల శ్రీనివాస్, బొద్దుల విజయ్, చింతకింది వెంకటేష్, పెండం బాలకృష్ణ, వెంగల్ దాస్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ మండల సభ్యత్వ నమోదు

పెన్‌పహాడ్,21సెప్టెంబర్,(ప్రభాతవార్త):



డిటిఎఫ్ మండల సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌లో భాగంగా శనివారం మండలంలోని పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులను డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనంద్ భాస్కర్ వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ కరెంటు బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుందని జీవో జారీ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అన్ని పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ వెంటనే అపాయింట్ చేయాలని ,ఖాళీగా ఉన్న పోస్టులలో ఉపాధ్యాయులను డిఎస్సీ నియామకం ద్వారా చేపట్టాలని, సిపిఎస్‌ను అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దశరథ, రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రావు, ఉపాధ్యా బృందం బి.నరేందర్, షేక్ ఉమర్, జిజవెంకటేశ్వర్లు,పిచ్చిరెడ్డి, గోవర్ధన్‌చారి, నరేష్,ప్రదీప్, విజయ కుమారి,నాగమణి, రాజ్యలక్ష్మి,స్నేహలత,వనజ ,ఉ పాల్గొన్నారు.

## ధరఖాస్తుల ఆహ్వానం



(తిపురారం,21సెప్టెంబర్,(ప్రభాతవార్త): మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ సివిక్స్ సబ్జెక్ట్ బోధించుటకు తాత్కాలిక ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికంటి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవర్ బేసిడ్ టీచర్(హెచ్‌బిటి)పిజిటి గల ఖాళీ పోస్టును భర్తీ చేసేందుకు అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 23,24 తేదీల్లో పాఠశాల పని వేళల్లో ధరఖాస్తులు సమర్పించుకోవాలని అన్నారు. ఈ నెల 25న సంబంధిత సబ్జెక్ట్ డెమో ద్వారా బోధించాలన్నారు.

# ఎన్నికల వాగ్దానాన్ని విస్మరిస్తే ప్రజా వ్యతిరేకత తప్పదు

## -సీపీఎం జిల్లా కార్యదర్శి ఏండి జహంగీర్



రాజాపేట ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరిస్తే ప్రజా వ్యతిరేకత తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శనివారం రాజాపేటలో సీపీఎం రాజాపేట 8వ మండల మహాసభ పబ్బుజు రాధమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు అమలులో జాప్యము తగదని అన్నారు. ప్రతి మహిళకు రూ.2500 పెన్షన్ రూ.4వేలు పెంపు కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ రైతులందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజాపేట మండలానికి రావలసిన తపాస్పల్లి రిజర్వాయర్ నీరు గత ప్రభుత్వం రాకుండా చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తపస్పల్లి రిజర్వావయర్ ద్వారా ఆలేరు ప్రాంతానికి నీరు అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తపస్పల్లి రిజర్వాయర్ ద్వారా నీరు అందించకపోవడం శోచనీయమని అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ పనులకు నిధులు మంజూరు చేసి సత్వరమే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎం కార్యకర్తలు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఉద్యమాలు విస్తృతపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, నాయకులు కటికల రామచంద్రం, ఉట్కూరు మాధవి, కత్తుల నర్సిరెడ్డి, రేపాక రమాదేవి, మీసాల నరసింహ్, బిర్రు కౌసల్య, దొంతి పుష్ప, పబ్బోజు శోభారాణి తదితరులు పాల్గొన్నారు. ముందుగా సీపీఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పుష్కర కాలానికి పైగా రైతులకకు సేవలు అందించిన మాధవి అభినందనీయురాలు



రాజాపేట ప్రభాతవార్త: వ్యవసాయ అధికారిణిగా 12 సవత్సరాలకు పైగా ఎనలేని సేవలందించిన కాయితి మాధవి అభినందనీయురాలని, ఆదర్శ వంతమైన విధులు నిర్వర్తించాలని పలువురు అభినందించారు. శనివారం రాజాపేటలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్చార్జి వ్యవసాయ అధికారిని అపర్ణ అధ్యక్షతన నిర్వహించిన వ్యవసాయ అధికారిని కాయితీ మాధవి సత్యనారాయణ బదిలీ అభినందన, సత్కార సభలో మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, గ్రామ శాఖ కార్యదర్శిలు, ఉద్యోగులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మారుమూల మండలమైన రాజాపేటలో ఎలాంటి రవాణా సదుపాయం లేకున్నప్పటికీ అన్ని గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండి క్షేత్ర పరిశీలన చేస్తూ అవసరమైన సలహాలు, సూచనలు రైతులకు అందిస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తూ జిల్లాలోనే రాజాపేట మండలానికి వ్యవసాయ పరంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి రాష్ట్ర స్థాయి అవార్డులను కూడా తెప్పించిన ఘనత మాధవికి దక్కిందన్నారు. ఇతర శాఖల అధికారుల సైతం వృత్తిని అభిమానించేలా మాధవి ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతులకు, అధికారులకు, జర్నలిస్టులకు, తోటి వ్యవసాయ శాఖ ఉద్యోగులకు ఓపికగా అవసరమైన సమాచారాన్ని ఇవ్వడంలో మాధవికి ఎవరు సాటి లేరు అని, అధిక కాలం పాటు రాజాపేట మండలంలో చక్కటి విధులు నిర్వర్తించిన ఘనత మాధవికే చెల్లిందన్నారు. తమ ఉపన్యాసంలో, సన్మాన కార్యక్రమంలో మాధవి సేవలు గుర్తు చేసుకుంటూ వీడ్కోలు పలుకుతూ రైతులు కంటనీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాధవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, పీఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మాజీ చైర్మన్ బోళ్ల రాఘవరెడ్డి, జిల్లా ఉత్తమ రైతు ఠాగూర్ స్వరణ్ పాల్ సింగ్, ఆర్ఎస్ఎస్ రాజాపేట సభ్యులు దాచేపల్లి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన నగర కార్యవర్గం ఎన్నిక

### -నగర కార్యదర్శిగా గద్దె నితిన్

భువనగిరి రూరల్ ప్రభాతవార్త: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో ఏబీవీపీ నగర కార్యవర్గం నిర్వహించారు. అభ్యాస వర్గకు ముఖ్యఅతిధిగా ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ జూపల్లి దీపికలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏబీవీపీ 1949 జూలై 9న కేవలం 5 మంది విద్యార్థులతో ప్రారంభమైన 2023 నాటికి 50 లక్షల మంది విద్యార్థులతో ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్‌గా విరాజిల్లుతుందన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తూ జాతీయవాదులుగా తయారు చేస్తూ గత 75 సంవత్సరాలుగా కాలేజీ క్యాంపస్‌ను ఆధారం చేసుకుని పనిచేస్తుందని అన్నారు. అనంతరం ఏబీవీపీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. భువనగిరి నగర కార్యదర్శిగా గద్దె నితిన్, సంయుక్త కార్యదర్శిగా మణికంఠ, వివేకనంద జోనల్ ఇన్చార్జిగా పవన్ కుమార్, అంబేద్కర్ జోనల్ ఇన్చార్జిగా గణేష్, ఉపాధ్యక్షుడిగా సామల సాయికుమార్, నగర కార్యవర్గ సభ్యులుగా నీలకంఠ, ఉదయ్, హర్షవర్ధన్, మణిసాయి, లోకేష్, అంకిత్ శివలను ఎన్నుకున్నారు.



## శ్రీ వాగ్దేవి శ్రీ సాయి కృప డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:



పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల, శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల వ్యవస్థాపకులు దరిపల్లి అనంత రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే కష్టపడే తత్వం ఉండాలని, ఆది మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తుందని అన్నారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి స్థాయిలో ఉండాలనే సంకల్పంతో ఉన్నతమైన విద్య అందిస్తున్నామన్నారు. నైపుణ్యం కలిగిన అధ్యాపకులు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, విద్యతోపాటు సాంకేతిక విలువలను అందజేయడం మా కళాశాలల సొంతమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌లు కొలను శ్రావణన రెడ్డి, మొహమ్మద్ యాకుబ్ బాబా, అధ్యాపక బృందం మహేందర్, వీరయ్య, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, అనూష, రామాంజనేయులు, రామకృష్ణ, దీపిక, హారిక, రాజు, మోయిన్, మాధవి, రమేష్, శ్యామ్, నాగమల్లేష్, సిబ్బంది సుమలత, అనిత, అంజలితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్యారంటీ గ్యాస్ సబ్సిడీ కార్డు అందజేత

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ బహదూర్ పేటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు బహదూర్ పేట డీలర్ జంపాల మంజుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి గ్యారంటీ గ్యాస్ సబబ్సిడీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుండే బీరయ్య, వస్పరి నర్సయ్య, బబ్బి, కుమ్మరి పద్మ, వీబీక్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో స్వచ్ఛత హీ సేవపై అవగాహన ర్యాలీ

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:



స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గాంధీ పార్కు నుండి పట్టణ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ ప్రజలందరూ స్వచ్ఛతపై అవగాహనతో మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా టైమ్స్ కళాశాల విద్యార్థులు, మహిళలు, పురపాలక అధికారులు, బ్యాంకు అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -ఛలో హైదరాబాద్ జెసిఎల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్, ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సీఐటియు ఆధ్వర్యంలో ఈనెల 23న హైదరాబాద్ జెసిఎల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో భావన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శనివారం పట్టణ కేంద్రంలో కార్మికుల అడ్డా వద్ద మాట్లాడుతూ.. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు సొములు, ప్రసాదు, రచ్చ కాల రమేష్, చిరావత్ బిట్టు, ధరావత్ గోవింద, భూక్య తులసి, మేకల వల్లాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టికాహారం తీసుకోవాలి

**- మండల వైద్యాధికారి పుష్పలత**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

గర్భిణీలు, పిల్లల తల్లులు, పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు చిన్నారులకు సైతం అన్ని పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి పుష్పలత అన్నారు. హుజూర్‌నగర్ ఐసిడిఎస్ పరిధిలోని 15వ అంగన్వాడి కేంద్రంలో విహెచ్‌ఎస్‌ఎన్‌డి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందపురం 1, 2, 3 తోపాటు 5, 6, 9, 10, 11 కేంద్రాల పరిదిలో ఉన్న వయసుకు తగ్గ బరువు, తగ్గ ఎత్తు, అలాగే ఎత్తుకు తగ్గ బరువు (శ్యామ్ మామ్) ఉన్న పిల్లలను మండల వైద్యాధికారి పుష్పలత ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు



అందించే పౌష్టికాహారం వివరాలు అలాగే మనం తీసుకునే రోజువారీ ఆహారంలో పోషక విలువలు వేటిలో సమృద్ధిగా ఉంటాయో వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ నూర్జహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, సావిత్రి, అంగన్వాడి టీచర్స్, ఆశ కార్యకర్తలు ఆయా కేంద్రాల పరిధిలోని తల్లులు, పిల్లలు, పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# లోక్ అదాలత్ సభ్యుల నియామకం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ న్యాయస్థానం ప్రాంగణంలో ఈనెల 28న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌కు సభ్యులను నియమిస్తూ హుజూర్‌నగర్ 2వ అదనపు జిల్లా ఇంచార్జ్ న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హుజూర్‌నగర్ 2వ అదనపు జిల్లా న్యాయస్థానానికి ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి లోక్ అదాలత్ సభ్యులుగా కాల్వ శ్రీనివాసరావు, షేక్ సైదా హుస్సేన్‌లను అలాగే సీనియర్ సివిల్ కోర్టుకు ప్రిసైడింగ్ అధికారిగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, సభ్యులుగా న్యాయవాదులు కుకడపు బాలకృష్ణ, కమతం నాగార్జున, జూనియర్‌సివిల్ కోర్టు ప్రిసైడింగ్ అధికారిగా జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ సభ్యులుగా న్యాయవాదులు చల్లా కృష్ణయ్య, పాలేటి శ్రీనివాసరావులు వ్యవహరిస్తారని ఈ ఉత్తర్వుల్లో ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు, జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

# వరసిద్ధి వినాయక దేవాలయంలో సంకట హర చతుర్థి పూజలు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని కోదాడ రోడ్డులో గల వరసిద్ధి వినాయక దేవాలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా మహా గణపతి దేవునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6గం.ల నుండే పంచామృతాలైన గోక్షీరం (ఆవుపాలు), పెరుగు, తేనె, పంచదార, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లతో అభిశేకాలు నిర్వహించారు. అనంతరం అలంకరణ, మంత్రపుష్ప నీరాజనం, ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తండు సైదారత్నం, 4వ వార్డు ఒరుగంటి నాగేశ్వరరావు, బచ్చు రామారావు, ఏలూరి రాంబాబు, లక్ష్మినంసింహస్వామి, జేష్టవేణ



సత్యనారాయణ, ఎడ్ల విజయ్, వెంకటనారాయణ, కీతా సుధాకర్, దయాకర్, అనిల్, అశోక్, శ్రీనివాసరెడ్డి, పలువురు ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఆశా వర్కర్స్ డే

*నేరేడుచర్ల సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*



ఆశా వర్కర్స్ డే ను శనివారం నేరేడుచర్ల మున్సిపాల్టీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆశాలు మంజుల, సీతలను మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ సరిత, కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించిన సందర్భంగా మాట్లాడుతూ వైద్యవృత్తిలో ఆశాల పాత్ర చాలా కీలకమైందని కరోనా సమయంలో దేశం అల్లకల్లోలం అయినా ఆశాలు మాత్రం వారి విధులను ధైర్యంగా నిర్వహించారన్నారు. అలాంటి వృత్తిలో పని చేస్తున్న ఆశాలను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పున్న నాగిని, సిహెచ్‌వో శ్రీనివాస్, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది నర్సయ్య, పుష్ప, సరిత, సునీత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

మండలంలోని హేమ్లతండాలో శనివారం జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపివో తిరునగరు గోపి మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని కోరారు. గ్రామాల పరిశుభ్రత వల్ల దోమలను అరికట్టి సీజనల్ వ్యాధులను అదుపు చేయవచ్చన్నారు. పాఠశాలలో జరిగిన శ్రమదానం, ప్రతిజ్ఞ, నడక పందాలు, పరుగు పందేలతోపాటు పలు కార్యక్రమాలను పరిశీలించారు. మేళ్లచెరువులో, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండా, కందిబండ, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామాలలో, పాఠశాలల్లో స్వచ్ఛత హిసేవ కార్యక్రమాలు, ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రతిజ్ఞలు, నడక పందేలు, పరుగు పందేలు పలు కార్యక్రమాలు ముమ్మరంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీల కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్,



గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దీప్తి, రాజశేఖరరెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయితీల సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కట్టా మాధవి, డి.వెంకటలక్ష్మిలను శాలువాలు, పూలమాలలతో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చత్రునాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు తప్పవని, వెళ్లిన ప్రతిచోట మన వృత్తి ధర్మం పాటించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిళ్ల శ్రీనివాసరెడ్డి, ఎంఎస్‌వో సత్యనారాయణరెడ్డి, నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పాలకవీడు ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య, ఉపాధ్యాయులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సైదులు, సంధ్య, స్వాతి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సంకష్ట హర చతుర్థి అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న గణపతిస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసి యున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో శనివారం సంకష్ట హర చతుర్థి సందర్భంగా గణపతిస్వామి వారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హోరతులు, హోమములు, గుడి సేవలు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఎంపివో హరిసింగ్**

*నేరేడుచర్ల సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అరికట్టవచ్చని ఎంపివో జి.హరిసింగ్ అన్నారు. శనివారం మండలంలోని పులగంబండతండా అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతిఒకరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. దోమల కారణంగా టైఫాయిడ్, మలేరియా, డెంగ్యు, చికెన్‌గున్యలాంటి వ్యాదులు వ్యాపిస్తున్నాయని, ప్రతి ఒకరు ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అప్పుడే దోమలను నిర్మూలించవచ్చున్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు. అనంతరం గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అరుణశ్రీ, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఏఎన్‌ఎం జానమ్మ, అంగన్వాడి టీచర్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు తన జీవితాన్ని ధార పోసిన స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి చేనేత సహకార సంఘంలో మండల పద్మశాలి సంఘం పూలే అధ్యయన వేదిక, బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సంఘం జిల్లా నాయకులు, బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూలే అధ్యయన వేదిక రాష్ట్ర నాయకులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ తన జీవితమంతా ప్రజా ఉద్యమాలు, దేశ శ్రేయస్సు కొరకు పాటుపడిన వ్యక్తి అని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోని ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకపోవాలని కోరారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ నైజాం నిరంకుశానికి ఎదురొడ్డి పోరాడిన దిశాలి, తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు మొట్టమొదట సారిగా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకొని ఉద్యమాలకు ఊపిరి అందించి రాష్ట్ర ఏర్పాటును తను చూడలేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్స రామ్మూర్తి, వంగరి సోమకృష్ణ, వెంగలి మధు, ఏనగందుల రవి, మద్దూరి శేఖర్, వంగరి ఉపేందర్, వంగరి సూర్యనారాయణ, వంగరి లక్ష్మినారాయణ, వంగరి సోమయ్య, యెల్లె మల్లయ్య, దుస్స వేణుగోపాల్, వంగరి రమేష్, గుండు కిరణ్, సుంకి వీరస్వామి, వంగరి పెద్ద సోమయ్య, మద్దూరి వెంకటయ్య, కొక్కుల సోమనర్సయ్య, బేతు ప్రవీణ్, మంచే అంబదాస్, కస్తూరి కృష్ణ, వెంగలి పాండయ్య, వంగరి కోటయ్య, వంగరి శ్రీను, వీరబత్తిని మల్లయ్య, కోట రాములు, మద్దూరి శంకరయ్య, మద్దూరి కృష్ణమూర్తి, అక్కల ఉప్పలయ్య, మూడ నాగరాజు, వంగరి కిషన్, కోట సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి ప్రొసిడింగ్ కాపీలను అందజేసిన చైర్మెన్

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభయహస్తం కార్యక్రమంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా కేవలం రూ.500 కే ఎల్పిజి సిలిండర్ అందించడం జరిగింది. మహాలక్ష్మి పథకకంలో భాగంగా లబ్ధిదారులకు మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు శనివారం నాడు ప్రొసిడింగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య, మాణిక్యమ్మ, సుకన్య, రేణుక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బస్ డిపో సాధనకై జరిగే మండలస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**

సెప్టెంబర్ 25న జరిగే తిరుమలగిరి బస్ డిపో సాధన కొరకై జరిగే విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని తిరుమలగిరి బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య పిలుపునిచ్చారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో సాధన కమిటీ కన్వినింగ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలందరు ఇంటికో మనిషి విధంగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల



గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాష, వేల్పుల లింగయ్య, హనుమంతు, రమేష్, యాదగిరి, లింగయ్య, యాకయ్య, నలుగూరి రమేష్, కందుకూరి కొండయ్య, మీనారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా స్కూల్‌లో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**




తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఫాతిమా స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒకరు విధిగా మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అఖిల, వార్డు ఆఫీసర్లు సోమయ్య, బిల్ కలెక్టర్లు, మహిళ సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన గరిడేపల్లి శాస్త్రవేత్తలు

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**

మాలిపురానికి చెందిన మాల సోమయ్య ఆగస్టు 1వ తేదిన పత్తి పంటకు (5 ఎకరాలు) జెకెఎస్ ఎరువుల దుకాణం జనగాం నుండి పారాక్వాట్ మరియు ఫమియోల్టాక్సిన్డ 50 శాతం ఎస్‌సీ కలుపు మందు కొనుగోలు చేసి తన 5 ఎకరాల పత్తి పంటకు పిచికారి చేశాడు. కలుపుతో పాటు క్రమేణ పత్తి మొక్కలు చనిపోవడం జరిగింది. దాని గురించి వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయగా వ్యవసాయ అధికారి కెవికె గరిడేపల్లి శాస్త్రవేత్తలకు రిపోర్టు ఇవ్వగా వారు శనివారం సందర్శించారు. డా.నరేష్, ఎ.కాల్, డి.ఆదర్శ్ ముగ్గురు శాస్త్రవేత్తలు వచ్చారు. అనంతరం మాలిపురంలోని పత్తి పంటను పరిశీలించి వారు మాట్లాడుతూ ఈ కలుపు మందు పంటపై పిచికారి చేయకూడదు. ఈ మందు పంటపై పిచికారి చేయడం వల్ల పత్తి చేను పాడైందని వారు తెలిపారు. ఈ రిపోర్టు డిఈఓ సూర్యాపేట వారికి పంపిస్తున్నామని వారు తెలిపారు. రైతుకు న్యాయం జరిగే విధంగా



చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఏడిఏ బాలు, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

శనివారం కొండగడప గ్రామశాఖ మహా సభ చేతరాశి నర్సింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విష జ్వరాలతో బాధపడుతున్న ప్రజలన్ని పట్టించుకోవట్లేదని, వెంటనే మారుమూల ప్రాంత గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఎమర్జెన్సీగా పెట్టాలని అన్నారు. హాస్పిటల్‌ల్లో డాక్టర్లు కూడా సక్రమంగా వైద్యానికి సంబంధించిన మందులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేతరాశి నర్సయ్య, లెంకల యాదయ్య, రామచంద్రయ్య, సిహెచ్.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

స్వాతంత్ర సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మోత్కూర్‌లో లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంఒల బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, నాయకులు గనగాని నర్సింహ్మా, కెమిడి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ విభాగాల కన్వీనర్‌గా అంతటి స్వామి గౌడ్

**మోత్కూర్ ప్రభాతవార్త:**

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగ్, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ విభాగానికి మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామానికి చెందిన న్యాయవాది అంతటి స్వామి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంతటి స్వామి గౌడ్ మాట్లాడుతూ.. సామాన్యులకు ఎంతగానో ఉపయోగపడే ఈ విభాగాన్ని బలోపేతం చేస్తూ బాధితులకు అండగా నిలిచేందుకు కృషి చేస్తానని అన్నారు. తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# రఘునాధపురంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజీకి ఘన నివాళులు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల రఘునాధపురం గ్రామంలో శనివారం ఉదయం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం కుల బాంధవుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య మాట్లాడుతూ.. మన పద్మశాలి ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ తొలి ఉద్యమ నాయకులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన నాయకుడు, పదవుల కన్నా నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన నిజమైన గాంధీయవాది ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, దేశానికి రాష్ట్రానికి ఎంతో సేవలు చేశారని అన్నారు. ఆయన సేవలు ఎంతో విలువైనవని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనమంతా ముందుకు సాగాలని అన్నారు. ముఖ్యంగా యువత, ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో ఆయన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రఘునాధ మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు, రాష్ట్ర, జిల్లా, మండల పద్మశాలి సంఘం నాయకులు, కుల బాంధవులు, అధిక సంఖ్యలో పాల్గొని బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.




# బీర్ల ఐలయ్యను కలిసిన ఎస్సి వర్గీకరణ వ్యతిరేక కమిటీ

రాజాపేట ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్యని రాజాపేట మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ శనివారం యాదగిరిగుట్టలో తన నివాసంలో కలిసి మెమొండం అందజేశారు. 2014 నుండి 2024 వరకు ఎస్సీ కులాలను ఎవరు ఎంతమంది ఉన్నారు. ఆ డేటా ఆధారంగా రాజ్యాంగబద్ధంగా వాళ్లకు రావాల్సిన వాటాను కచ్చితంగా పంపిణీ చేయాలని, మునుముందు కావాల్సిన మాల ఉపకులాలకు తక్కువ వచ్చిన రాజ్యాంగబలాలు దక్కనిచో విచ్చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కమిటీ సభ్యులు, మాల మన రాష్ట్ర కార్యదర్శి అన్యకిష్టయ్య, సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు మన శీను, బాబు, కనకరాజు, నరసాపురం అధ్యక్షులు రాగం నరసింహులు, మీసాల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు అంజలి తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



నేడు ఆలేరు పట్టణంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ సహకార చేనేత శాఖ జిల్లా ఇన్చార్జి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరవుతున్నారని తెలిపారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా, మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


# మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:




నేడు ఆలేరు పట్టణంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ సహకార చేనేత శాఖ జిల్లా ఇన్చార్జి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరవుతున్నారని తెలిపారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా, మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కృత్రిమ అవయవం అందజేసిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రానికి చెందిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, ఎస్సీ బిల్డర్స్ దేవలపర్స్ ఎండి, లైన్స్ క్లబ్ చైర్మన్, ఎస్సీ బిల్డర్స్ దేవలపర్స్ ఎండి, లైన్స్ క్లబ్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి అవసరమైన కృత్రిమ అవయవాన్ని అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన పి.వీరమ్మ అనే మహిళకు అందజేయగా ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ శ్రీధర్ కృష్ణ విశ్వనాధరెడ్డి తదితరులు ఉన్నారు.

# యాదగిరీషుని సేవలో ఎన్నికల కమీషనర్ రాణికుముదినీ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వెలసిన స్వయంభు శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదినీ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈమెకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహింపజేశారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి భాస్కర్‌రావు స్వామి వారి మెమోంటో, ప్రసాదాన్ని అందజేశారు.

# పిఆర్‌టియు టిఎస్ యూనియన్ నాగార్జునసాగర్ అర్బన్ శాఖ అధ్యక్షులుగా వట్టిపల్లి అంజయ్య

నాగార్జునసాగర్ 21 ప్రభాతవార్త
నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని మోడల్ హై స్కూల్ నందు జరిగిన పిఆర్‌టియు టిఎస్ యూనియన్ ఎన్నికలలో నాగార్జునసాగర్ అర్బన్ శాఖ అధ్యక్షులుగా వట్టిపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా వరలక్ష్మి, అసోసియేట్ అధ్యక్షులుగా ప్రసాద్, మహిళ కార్యదర్శిగా గగనేశ్వరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ యూనియన్ సీనియర్ నాయకులు భిక్షంగౌడ్, వడ్డేపల్లి వెంకటేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, పెదవూర మండల అధ్యక్షులు వీరారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు పాపిరెడ్డి, మాజీ అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## పిఆర్‌టియు టిఎస్ యూనియన్ నాగార్జునసాగర్

## అర్బన్ శాఖ అధ్యక్షులుగా వట్టిపల్లి

నాగార్జునసాగర్ 21 ప్రభాతవార్త
నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని మోడల్ హై స్కూల్ నందు జరిగిన పిఆర్‌టియు టిఎస్ యూనియన్ ఎన్నికలలో నాగార్జునసాగర్ అర్బన్ శాఖ అధ్యక్షులుగా వట్టిపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా వరలక్ష్మి, అసోసియేట్ అధ్యక్షులుగా ప్రసాద్, మహిళ కార్యదర్శిగా గగనేశ్వరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ యూనియన్ సీనియర్ నాయకులు భిక్షంగౌడ్, వడ్డేపల్లి వెంకటేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, పెదవూర మండల అధ్యక్షులు వీరారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు పాపిరెడ్డి, మాజీ అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పింక్ కలర్ డే

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:
కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పింక్ కలర్ డేను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో విద్యార్థిని, విద్యార్థులు పింక్ కలర్ దుస్తులతో అందరిని అలరించే విధంగా పాఠశాలకు రావడం జరిగింది. ముఖ్యంగా ఇందులో అలరించే విధంగా పాఠశాలకు రావడం జరిగింది. ముఖ్యంగా ఇందులో కిండర్ గార్డెన్ చిల్డ్రన్స్‌కి వివిధ రకాల చిత్రాల ద్వారా, పాటలు, నృత్యాలు, కార్యకలాపాలు ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా చూపించి పింక్ కలర్‌పై అవగాహన కలి ్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఆనందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు రంగులపై అవగాహనం వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ సుల్తానా, డ్రాయింగ్ టీచర్ ఉమామహేశ్వరి, సుష్మ, మాధవి, సుజాత, లలిత, శోభరాణి, శోభరాణి, దీపిక, సరస్వతి, సా ్వతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# వ్యవసాయ అధికారిణి మాధవి దంపతులకు జర్నలిస్టుల సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో 12 సంవత్సరాలకు పైగా వ్యవసాయ శాఖ అధికారిణిగా విశేష సేవలు అందించి, బదిలీపై వెళ్లిన కాయితి మాధవి సత్యనారాయణ దంపతులను శనివారం రాజాపేట మండల జర్నలిస్టులు చేనేత శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. రాజాపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సత్కార సమావేశంలో జర్నలిస్టులు మాధవి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, ఎక్కలదేవి వెంకటేశ్వర్లు, బీర్ల బాలకిషన్, చీర మహిపాల్, బాధిని నగేష్, బాలరాజు, వెంకటేశం తదితరులు ఉన్నారు.